VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

★ 4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. ▲ 193

విశాలాంధ్ర

206140

7 సంపుటి * విజయవాడ బుధవారం మార్గశిరం 5-1880 [నవంబరు 26-1958] * సంచిక 245

ఆంధ్రా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, నవంబరు 25

ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ పదవీకాలం 1959 ఏప్రిల్ వరకు పొడిగిస్తూ యూనివర్శిటీ, చట్టం సవరణబిల్లును నేడు ఆంధ్ర శాసనసభ ఆమోదించింది.

మొరార్జీ దేశాయి ప్రకటనలపై రాజ్యసభలో చర్చ జరిపించాలి

— శ్రీ భూపేష్ గుప్త ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు 25

విశాఖ పర్యటనపై ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి చేసిన ప్రకటనల గురించి చర్చకు అవకాశం యివ్వాలని రాజ్యసభ వ్యవస్థ నిష్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త నేడు కోరారు. అందుకు సాధన ప్రాయంగా నోటీసు యివ్వవలసిందిగా సభాధ్యక్షులు తెలియజేశారు.

యూనివర్శిటీల స్వపరిపాలనకు విఘాతం కల్గించే సూచనలు

సంయుక్త పరిశీలన కమిటీ సిఫార్సులతో విభేదిస్తూ శ్రీ సుందరయ్య ప్రభృతుల ఆక్షేపణ

ఆంధ్ర యూనివర్శిటీ చట్టం సవరణ బిల్లుపై ఆక్షేపణలు

న్యాయశాస్త్రరీత్యా సక్రమమైనదికాదని ప్రతిపక్షాల ప్రతిఘటన: పునః పరిశీలనకై వాయిదా

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాదు, నవంబరు 24

నేడు ఆంధ్రశాసనసభ సమావేశం ప్రారంభమైంది. తొలినాటి చర్చలోనే న్యాయశాఖవారి చేతకానితనం వల్ల సభ రభసగా మారింది. ప్రతిపక్షాలవారు న్యాయశాస్త్రసంబంధమైన పలుఅభ్యంతరాలను చూపి యీ ఆంధ్ర యూనివర్శిటీ చట్ట సవరణబిల్లును పరిశీలనకే తీసికోవడానికి వీల్లేదని ప్రతిఘటించారు. పునఃపరిశీలనకై ప్రభుత్వం రేపటికి వాయిదా వేసింది.

ఆంధ్ర యూనివర్శిటీ వైస్‌ఛాన్సలరు ఈ నెల 28 వ తేదీన పదవీవిరమణ చేయవలసివుంది. ఆయన పదవీకాలం 7 వ తేదీతో ముగుస్తుంది. కాని సెలెక్ట్ కమిటీ వారు ఆంధ్ర యూనివర్శిటీ చట్ట సవరణ బిల్లును నేడు శాసనసభకు సమర్పించారు. ఈ బిల్లు ప్రకారం వైస్ ఛాన్సలరును ఛాన్సలరు నియమించవలసివుంది. అందుకని ప్రస్తుత వైస్ ఛాన్సలరు సవరించిన 1959 ఏప్రిల్ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఒక చిన్న సవరణ బిల్లును ప్రతిపాదించింది. తత్ఫలితంగా ఛాన్సలరు వైస్ ఛాన్సలరును నియమించడానికి అవకాశం లభిస్తుందని ప్రభుత్వ అభిప్రాయం.

ఏ చట్టానికైనా సవరణ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు ఫలానా క్లాజును సవరిస్తున్నామనో లేదా ఫలానా కొత్త క్లాజును చేర్చుతున్నామనో చెప్పవలసి వుంటుంది. కాని ప్రభుత్వం ఇప్పుడు శాసనసభ సవరణబిల్లులో అలాంటి పేరేమీ లేదు "మూల చట్టంలో ఏ లాంటి సంబంధమూ లేకుండా" వైస్ ఛాన్సలరు పదవీ పరిమితిని పొడిగించాలని మాత్రంవుంది. దానిపై ప్రతిపక్ష సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అభ్యంతరం చెప్పారు. ఈ సవరణబిల్లు న్యాయశాస్త్రరీత్యా సరియైనదికాదనీ, ఏ క్లాజులూ ఇది సవరణసూచించడం లేదు కాబట్టి ఇది సక్రమమైనదికాదనీ వాదించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు ఈవాదనను బలపరిచారు. మూలచట్టంలో ఏక్లాజూలేకుండా ఇదిసవరణ కాదు లేదు కాబట్టి ఇది స్వతంత్ర బిల్లు అవుతుందేగాని సవరణ బిల్లు కాజాలదన్నారు.

శ్రీయుతులు పి. నరసింహారావు (సోషలిస్టు) ఆర్ బి రామకృష్ణరాజు (కమునిస్టు) రొక్కం లక్ష్మీనరసింహం దొర (మాజీ స్పీకరు) గార్లుకూడా ఈ వాదనను బలపరిచారు.

ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలరు పదవిని పొడిగిస్తూ లోగడ అచ్చం ఇలాంటి బిల్లునే తెచ్చిన ఉదంతాన్ని పేర్కొని విద్యామంత్రి బిల్లును సమర్థించుకోడానికి ప్రయత్నించారు. అయితే అప్పుడు సవరించింది ఒక నిబంధనకాదే కాని చట్టం కాదనీ అందుకని ఆ పోలిక ఇక్కడ వర్తించదని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అభ్యంతరం చెప్పడంతో విద్యామంత్రి తూర్పారపట్టవలసి వచ్చింది.

ప్రభుత్వం బిల్లు పరిశీలనను రేపటికి వాయిదా వేసింది.

ఈ బిల్లు మంత్రి చెడ్డలను గురించి అనలు ప్రస్తావించలేదు.

అంతకు ముందు సోషలిస్టు సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గారు ఈ బిల్లుగురించే సభాహక్కు సమస్యను ఒకదానిని లేవనెత్తారు. ఆంధ్ర యూనివర్శిటీ చట్ట సవరణ బిల్లును సభవారు ఆమోదిస్తారనే భరోసాతోనే మంత్రివర్గం యీ బిల్లును తెచ్చిందన్నారు. ఇప్పుడు సభఅంటే కేవలం తమకు ఆమోదముద్ర వేసే సంస్థ మాత్రమేనన్న ప్రభుత్వ అభిప్రాయం దీనివల్ల వ్యక్తమవుతున్నదని ఆయన అన్నారు.

సభవారు బిల్లును ఆమోదించగలరనే నమ్మకం మంత్రికుండడంలో తప్పులేదని చెప్పి స్పీకర్ ఈ అభ్యంతరాన్ని తోసివేశారు.

అయితే చట్టం ప్రకారం వైస్ ఛాన్సలరు పదవిని పొడిగించే అధికారం సెనేట్‌కేనని ఈ సభకు లేదని శ్రీ రామమూర్తిగారు మరొక అభ్యంతరం తెచ్చారు.

ఈ సభవారు చట్టాన్ని చేసినప్పుడు దానికి సవరణచేసే అధికారంకూడా వారికి దఖలు పడుతుందని ముఖ్యమంత్రి వాదించారు.

అంతకు సభ రేపు ఉదయం తొమ్మిది గంటలకు వాయిదాపడింది.

పిటీషన్ల కమిటీ

శ్రీయుతులు డిప్యూటీ స్పీకరు కొండా లక్ష్మణ్, ఎస్. సి. శేషాద్రి, బి రంగారెడ్డి, తెల్లాకుల జాలయ్య, పి. నరసింగరావుగార్లతో పిటీషన్ కమిటీని నియమించారు.

ప్రభుత్వం లోగడ జారీచేసిన కొన్ని నోటీసులను మంత్రి అంతకు ముందు సభవారికి సమర్పించారు. దీనిపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు లేచి ఈ పత్రాలను చాలా ఆలస్యంగా అందించిన విషయాన్ని సభాపతి దృష్టికి కొనిరాగా ఆయన మంత్రులకు 'మందకొడి పనికిరాదని మందలించారు.

శాసన సభ్యత్వానికి రాజీనామా యిస్తూ శ్రీమతి తమనుమగజపతిరాజు వ్రాసిన లేఖ తమకందిందని స్పీకరు ఒక ప్రకటన చేశారు. (వి.వి)

ఆంధ్ర శాసనసభలో ఆయూబ్ ఖాన్!

హైదరాబాద్, నవంబరు 25

"ఆంధ్ర శాసనసభలో ఎవరీ ఆయూబ్ ఖాన్?" అని కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ బి. జి. యమ్. ఎ. నరసింగరావు, సాధారణంగా ముస్లిము లు ధరించే టర్కీ ఉన్ని టోపీ పెట్టుకున్న ఒక మంత్రికేసి చూపిస్తూ అన్నారు. అంతకు ఆ టోపీ ధరించిన మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు హడావుడిగా టోపీ తీసివేసి నవ్వుతూ "తానా పదహారణాల ఆంధ్రుణ్ణేన"ని అన్నారు. (వి. వి.)

పాక్ పరిణామాలపై చర్చకు రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు, 24

భారత-పాక్ సంబంధాలన్నిటిలో పాకిస్తాన్‌లో జరిగిన పరిణామాలు ఏ మేరకు నష్టపరచాయో చర్చించాలని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త రాజ్యసభలో ఒక తీర్మానం ప్రతిపాదించారు.

రాజ్యసభలో శుక్రవారం ఈ సమస్య చర్చకు రాగలదని తెలుస్తున్నది.

తిరువనంతపురంలోవున్న ఆయుర్వేద కళాశాలలో ఇటీవలనే ఆరుగురు అసిస్టెంటు ప్రొఫెసర్లను నియమించారు.

ఆంధ్ర శాసనసభలో విద్యామంత్రిచే కమిటీ నివేదిక సమర్పణ

హైదరాబాద్, నవంబరు 25

ఉభయ సభల సంయుక్త పరిశీలన కమిటీ ఆమోదించిన ఉస్మానియా యూనివర్శిటీ బిల్లులో ప్రజాస్వామ్య విరుద్ధమైన అనేక నిబంధనలున్నాయని కమిటీ సభ్యులైన ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్యగారూ మరి ఎనిమిదిమంది సభ్యులూ తమ భిన్నాభిప్రాయం తెలిపారు.

సంయుక్త పరిశీలన కమిటీ ఆమోదించిన రూపంలో ఈ బిల్లును నేడు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు శాసన సభకు సమర్పించారు. సంయుక్త పరిశీలన కమిటీవారు యూనివర్శిటీకి ఒక ప్రో ఛాన్సలర్ ఉండాలనీ, గవర్నరు ఈ ప్రో ఛాన్సలర్‌ను నామినేట్ చేయాలనీ సిఫారసు చేశారు. ప్రో ఛాన్సలర్ పదవీకాలం అయిదు సంవత్సరాలు వుటుంది. గవర్నరు ఛాన్సలరుగా ఉంటారు. ముగ్గురకు తక్కువగా కాకుండా ఒక కమిటీ తయారుచేసిన జాబితానుండి వైస్ ఛాన్సలర్‌ను ఛాన్సలర్ నియమిస్తారు.

శ్రీ సుందరయ్య ప్రభృతులు తమ భిన్నాభిప్రాయాన్ని ఇలా తెలియజేశారు.

"సెనెట్ నామమాత్రంగా తయారుచేయబడింది. వైస్‌ఛాన్సలర్ ఛాన్సలర్‌చే నామినేట్ చేయబడాలని నిర్ణయించారు. సెనెట్, సిండికేట్‌లపై ఛాన్సలర్‌కు సర్వాధికారాలు ఇచ్చారు. ఈ విధంగా యూనివర్శిటీ స్వపరిపాలనాధికారానికి విఘాతం కల్గించారు.

ఉస్మానియా యూనివర్శిటీ బిల్లులోని అన్ని అభివృద్ధి నిరోధక నిబంధనలను ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీల బిల్లుల్లో పొందుపరిచారు. అందుచేత ఈ ప్రజాస్వామిక విరుద్ధ నిబంధనలను మార్చకపోతే, యూనివర్శిటీల నిర్వహణలో గ్రూపు రాజకీయాలు, స్పర్ధలు రాజ్యం చేస్తాయి. ప్రభుత్వం ఎప్పుడూ యూనివర్శిటీలకు స్వయం పాలనాధికారం వుండాలని అంటూవుంటుంది. కాని ఈ బిల్లులు ప్రజాస్వామికానికి విరుద్ధంగా, కేంద్రీకృత నిరంకుశాధికారానికి మార్గాన్ని సుగమంచేస్తున్నాయి".

ఉభయ సభల సంయుక్త పరిశీలన కమిటీ ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీల బిల్లులపై గూడా నివేదికలను అందజేసింది.

త్రిపుర - అస్సామ్‌లను కలిపే రైల్వేలైను

న్యూఢిల్లీ, నవంబరు 24

త్రిపురను రైలుమార్గా అస్సామ్‌కు కలిపేందుకు ఒకపథకాన్ని ప్రణాళికా సంఘంవారు పరిశీలించు తున్నారని నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా రైల్వేల ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి తెలియజేశారు.

జెట్ విమానం కాలి కూలిన వైనం

రాజకోట, నవంబరు 25

జామ్‌నగర్ నుండి ఢిల్లీకి వెడుతున్న ఒక జెట్ విమానం గత ఆదివారంనాడు రాత్రి భారీస్థాయిలో లోగ్రామంవద్ద తగులబడి కూలిపోయింది. ఈ గ్రామం జామ్‌నగర్‌కు నాలుగు మైళ్ళ దూరంలో వుంది.

విమాన చోదకుడు ప్రాణాలను కోల్పోయాడు. విమానంలో అతడొక్కడే వున్నాడు.

కరాచీలో గ్రీక్ దౌత్యప్రతినిధి హత్య

కరాచీ, నవంబరు 24

కరాచీలోని గ్రీకు కాన్సులేట్ జనరల్ (దౌత్య ప్రతినిధి) స్పైరాన్ పాస్కాలిస్‌ని ఆయన భవనం లోనే తుపాకీతో పాల్చివేశారు. ఈ ఘాతుకానికి కారణం ఏమిటో ఇంతవరకు తెల్లడికాలేదు.

భారత స్వాతంత్ర్యసమరంలో ఆత్మార్పణచేసిన వీరులకు ఎర్రకోటవద్దస్మారక చిహ్నం

భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 24

1857 నుండి 1947 వరకూ భారత స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటాల్లో ప్రాణాలర్పించిన వీరుల జ్ఞాపకార్థం నెలకొల్పవలసిన అఖిల భారత స్మారకచిహ్నాన్ని చరిత్రాత్మకమైన ఎర్రకోట ముందు నిర్మించడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర హోంశాఖామంత్రి పండిత పంత్ తెలియజేశారు.

ఈ స్మారకచిహ్నాన్ని నిర్మించే పద్ధతిని గురించి వాస్తుశిల్పిలతో చర్చలు జరిగాయనీ, త్వరలోనే దాని విషయమై ఒక తుదినిర్ణయాన్ని తీసుకొంటామని ఆయన చెప్పారు.

రక్షణ సమస్యపై లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 24

ఇటీవల పాకిస్తాన్‌లో సంభవించిన పరిణామాలు, వాటివల్ల భారతదేశానికి రానున్న ప్రమాదాల దృష్ట్యా భారత దేశ రక్షణ సమస్యపై లోక్‌సభవారు ప్రత్యేకం చర్చించడానికి నిర్ణయించారు. (వి వి)

బడుగు దేశాల పారిశ్రామికాభివృద్ధి పట్ల రష్యా ఆసక్తి

— మహలనోబిస్ వివరణ

టోకియో, నవంబరు 28

"బడుగుదేశాలను పారిశ్రామికం చేయడానికి తోడ్పడడం విషయమై సోవియటు, తదితర సోషలిస్టుదేశాలు అత్యంత ఆసక్తి చూపుతున్నాయి. పశ్చిమదేశాలపై ఆధారపడవలసిన అవసరాన్ని తగ్గించి, ఈబడుగుదేశాలు మరింత స్వతంత్రంగా మనగలగడానికి ఇది దారి తీస్తుంది. అందువల్ల ఆ సోషలిస్టు దేశాలకు అంత ఆసక్తి. పశ్చిమదేశాలు అలాకాకుండా, బడుగు దేశాలను పారిశ్రామికం చేయడంలో తోడ్పడాలనే ఉద్దేశాన్నే కనబరచడం లేదనీ ప్రఖ్యాత భారత అర్థశాస్త్రవేత్త ఆచార్య మహలనోబిస్ టోకియోలోని అంతర్జాతీయ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు ఈ సమితి ఆతిథ్యం ఆయన గౌరవార్థం వచ్చాడు.

ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"బడుగుదేశాల్లోని ముడిపదార్థాల విషయంలో తమకే ఇలా ఆత్యధిక సౌకర్యాలుండాలనేది సోషలిస్టు రాజ్యాల ధోరణి. సోవియటు యూనియన్ మొదలైన దేశాలు ఇటువంటి ఆధ్యాత్మిక సేవేమీ కోరకుండానే సహాయాన్ని అందజేయడానికి సిద్ధంగా ఉన్నాయి ఆసియాలో పశ్చిమ రాజ్యాల ప్రాబల్యాన్ని తగ్గించడం ఆసియాల కోరిక.

"సోవియటుకు ప్రత్యక్ష సైనిక లక్ష్యాలులేవు. అయితే పరోక్ష రాజకీయ లక్ష్యాలున్నాయి. అందువల్ల ఉచ్చులు తగిలించ కుండానే సహాయాన్ని అందజేయ గలుగుతూంది.

ఉత్సాహకర సలహాలు

"భారతదేశం పరిశ్రమల గొడవ పెట్టుకోకుండా, వ్యవసాయం మీద మాత్రమే కేంద్రీకరించాలని కొన్ని దేశాలవారు మాకు తెగులహాలిస్తున్నారు. అయితే ఎంతసేపూ పండే సరకులూ, వ్యవసాయ ఉత్పత్తులే ఎగుమతి చేసుకుంటూనే కూర్చుంటే ఏ దేశంకూడా తనప్రజల జీవన స్థాయిని పెంపొందించుకోజాలదు. అమెరికాలో కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా వ్యవసాయ సబ్సిడీలిస్తోందని మనకు పట్టుబట్టాలా? ప్రస్తుత జీవన స్థాయిని నిలుపుకోలేకపోతున్నారు కాబట్టి అభివృద్ధి పొందిన ఆ దేశంలోనే అలాంటి ఆత్మవిశ్వాసం ఆ బడుగు దేశాల్లో, ఒక్క వ్యవసాయం మీదనే ఆధారపడితే జీవన స్థాయిని

(మిగతా 4వ పేజీలో)

అభివృద్ధి చేసుకోవడం పూర్తిగా అసాధ్యమే అవుతుంది."

తూర్పు, పశ్చిమదేశాల పరస్పర సహకారం

అంతర్జాతీయ పరిస్థితులను గురించి మాట్లాడుతూ శ్రీ మహలనోబిస్ ఈ కిగువ విషయాలు తెలిపారు:

బడుగు దేశాలవిషయంలో తూర్పు పశ్చిమదేశాల ప్రయోజనాలు పరస్పరం విరుద్ధం. ఈ వైరుధ్యం కొనసాగినన్నాళ్ళు పరిణామాలకూ, మూడవ ప్రపంచ యుద్ధానికీ దారితీయవచ్చు

ప్రపంచంలో అంతర్జాతీయ సంబంధాల విషయంలో ప్రస్తుతం ఒక ముఖ్యమైన ఘట్టం ప్రారంభమయింది బడుగు దేశాలు త్వరితంగా అభివృద్ధి కావడానికి తోడ్పడడంలో తూర్పు, పశ్చిమదేశాలు పరస్పరం సహకరించుకోవాలి. ప్రస్తుతదశలో ఈ తూర్పు పశ్చిమ దేశాలు పరస్పర సహకారంపైనే ప్రపంచ భద్రత ఆధారపడి వుంది

బడుగుదేశాల అభివృద్ధికి తోడ్పడడం ఏమంత కష్టమైనపని కాదు. ఏటా అయిదారువందల కోట్లడాలర్లు ఖర్చుపెడితే చాలు. ఇది యేమంత పెద్దమొత్తంకూడా కాదు. అట్లాంటి కూటమి రాజ్యాల ప్రయోజనాలు యిది పరోక్షంతు మాత్రమే

బడుగుదేశాలకు సహాయంచేయడం విషయంలో ఏదేశాలు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ఆదేశాల ఖ్యాతి బయటపడుతుంది ఈ విషయాన్ని గమనించడంలో నిష్ఫలమైతే నూర్పు పశ్చిమ దేశాలమధ్య సహకారం కుదిరే అవకాశాలూ, యుద్ధప్రమాదాన్ని నివారించే అవకాశాలూ పెరుగుతుంది.

ఆంధ్ర శాసనసభలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనవద్దని ఆంధ్రమంత్రులకు సూచన

లోగడ అనధికారహోదాలో మాత్రమే పాల్గొన్నామని ఆంధ్ర ముఖ్యమంత్రి జవాబు

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, నవంబరు 25

మంత్రులు అధికార హోదాతో ఎన్నికలలోపాల్గొనరాదని సూచిస్తూ తమకు వర్తమానం అందినదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఇటీవల జరిగిన పుపఎన్నికలలో మంత్రులు అనధికార హోదాతోనే మాత్రమే పాల్గొన్నారని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ఎల్లాప్రగడ రాజేశ్వరరావు, శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు లడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి యీ సమాధానం యిచ్చారు.

శ్రీ విశ్వేశ్వరరావుగారు, మంత్రులు బందోబస్తు లేకుండా వెళుతున్నారా? అని అడిగారు.

ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ తాము ప్రభుత్వ యంత్రాంగాన్ని సాధ్యమైనంతవరకు వినియోగించుకోవడం లేదనీ, పోలీ రక్షణ దృష్ట్యా మాకు తెలియకుండానే ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా కొంత బందోబస్తు జరగవచ్చునని అన్నారు.

శ్రీ బస్వారెడ్డి శంకరయ్య: కేరళ కమ్యూనిస్టు ఉపఎన్నికలలో మంత్రులెవరూ పాల్గొనలేదు. కడకు కేంద్ర మంత్రులు కూడా తమ పర్యటనను రద్దు పరచుకున్నారు.

ఆంధ్రప్రభుత్వం ఈ ఆదర్శాన్ని అనుసరించి మంత్రులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చూస్తుందా?

ముఖ్యమంత్రి: కేరళ మాకు పేదవాస్యం కాదు.

శ్రీ బసవ మానయ్య: ముఖ్యమంత్రి చెప్పిన మాటలు వాగితంమీద మాత్రమే ఉంటాయి ఆచరణలో జరిగేది వేరుగా ఉంటోంది.

ముఖ్యమంత్రి: చెప్పటం ఒకటి చేయడం ఒకటి బసవ మానయ్యగారికి అలవాటేమోకానిమాకుమాత్రంకాదు

ఘనా, గినియాల విలీనీకరణ

ఉభయ రిపబ్లిక్ ప్రభుత్వాల మధ్య ఒడంబడిక

కోనాక్రీ (గినియా) నవంబరు 25

ఘనా రిపబ్లిక్‌నూ, ఫ్రెంచి వలస పాలననుండి యిటీవలనే విముక్తమయి స్వతంత్ర రిపబ్లిక్‌గా ఏర్పడిన గినియానూ కలిపి ఒకేరిపబ్లిక్ చేయడానికి ఉభయ ప్రభుత్వాలకూ ఒడంబడిక కుదిరింది.

భవిష్యత్తులో పశ్చిమాఫ్రికా దేశాలసమాఖ్యకు ఈఐక్యరిపబ్లిక్‌బీజం కాగలదని ఉభయపక్షాల ఆశయం.

ఈ ఒడంబడికపై ఘనా రాజధాని అక్రాలో ఘనా ప్రధాని న్క్రుమా, గినియా ప్రధాని సికాటోరేలు సంతకాలు చేశారు. అమెరికాలో 13 రిపబ్లిక్‌లు కలిసి యు. యస్. ఏ (అమెరికా సంయుక్త రాష్ట్రాలు)గా ఏర్పడడాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ ఐక్య రిపబ్లిక్‌ని ఏర్పరచుకున్నామని ఉభయ ప్రధానులూ ఈ సందర్భంలో ఒక సమిష్టి ప్రకటన చేశారు.

ఈ ఒడంబడిక కుదుర్చుకొని ప్రధాని సికాటోరే నేడు గినియా రాజధాని కోనాక్రీ తిరిగి వచ్చారు. ఘనాసందర్శన తమకెంతో సంతృప్తి నిచ్చిందనీ, ఆఫ్రికాలోని వ్యాకోచ్యానికి అక్కడ మార్గం ఏర్పడిందనీ ఆయన నేడు పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ అన్నారు.

ఫ్రాన్సుకి డిగోల్ రూపొందించిన ఫాసిస్టు రాజ్యాంగ ప్రణాళికపై జరిగిన జనవాక్య సేకరణలో గినియా దేశం ఒక్కటే దానికి వ్యతిరేకంగా ఓటు చేసింది. దానితో ఫ్రెంచి ప్రభుత్వం గినియాకు స్వాతంత్ర్యం ఇచ్చివేసి, దానితో తెగతెంపులు చేసుకుంది ఆవిధంగా గినియా అక్టోబరు 2 వ తేదీన స్వతంత్ర రిపబ్లిక్ అయింది.

గినియాకు, ఘనాకు మధ్య 850 మైళ్ళదూరం. ఇంకా ఫ్రెంచి వలస పాలనకింద నున్న ఐవరీకోస్టుదేశం ఈ రెండిటిమధ్య ఉంది.

విశాలాంధ్ర

బుధవారం 26-11-58

శకమాన మార్గశిరం 5-1880

ఐక్యకార్మికోద్యమ ఆవశ్యకత

ధరలు పెరగడంతో అది నరకి అనేక ఇబ్బందులకు గురవుతున్న కార్మికులు పరిస్థితి మరింత దిగజారుతోంది. పెట్టుబడిదారులు మాత్రం దేశవ్యాపికంగా తమకున్న ప్రచారక యంత్రాన్నీ, ప్రభుత్వం వైగల పలుకుబడినీ ప్రయోగించి జాతీయ పునర్నిర్మాణానికై ఉద్దేశించబడిన లక్ష్యాలకు వ్యతిరేకంగా సదుపాయాలు గుంజుకోవలుగుతున్నారు. ఈ పరిస్థితుల్లో కార్మికవర్గం ఐక్యసంఘటిత శక్తిని పెంపొందించుకోవడం ద్వారానే తన హక్కులకై పోరాడగలుగుతుంది. ఆ విధంగానే తమ హక్కులన్నీ దేశానికి అత్యంతావసరమయిన ప్రణాళికా లక్ష్యాలనూ కాపాడగలుగుతుంది.

రిట్రెంచిమెంటు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న కొన్ని కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకై కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ, నిమ్న జాతుల సమాఖ్యనాయకులు బొంబాయిలో ఒక ఐక్యకార్మిక సంఘాన్ని ఏర్పరచాలని నిర్ణయించుకోవడం ఆదర్శం. కాగా జమ్‌షెడ్‌పూర్‌లో సమావేశమవుతున్న జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సైతం కార్మికోద్యమ ఐక్యతకు విఘాతం.

ఆంధ్ర - మద్రాసు సరిహద్దు బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 24

ఆంధ్ర - మద్రాసు సరిహద్దుబిల్లు చిత్తుప్రతిని అభిప్రాయ సేకరణకు ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలకు పంపామని నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, హోం మంత్రి శ్రీపంత్ వెల్లడించారు.

బిల్లుకు తుది మెరుగులు దిద్దిన తరువాత ఆంధ్ర, మద్రాసు శాసన సభలు దాన్ని పరిశీలించి, తమ అభిప్రాయాలను కేంద్రానికి తెలియజేస్తాయని శ్రీ పంత్ అన్నారు.

విశ్వవిద్యాలయాల బిల్లులు

హైదరాబాద్, నవంబరు 24

ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయ చట్ట సవరణల బిల్లులను, ఉస్మానియా యూనివర్సిటీ బిల్లును సెలెక్టు కమిటీ అధ్యక్షులైన విద్యాశాఖ మంత్రి నేడు ఆంధ్ర శాసనసభకు సమర్పించారు.

సెలెక్టు కమిటీ నివేదికకు ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు సుందరయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, సి. రాజేశ్వరరావు, బద్దం ఎల్లారెడ్డి, జాలాల గోపాలకృష్ణయ్య, నరసింగరావు, భాట్టం శ్రీరామమూర్తి, మర్రి చెంచయ్యగార్లు, సింగరాజు రామచంద్రయ్య గార్లు భిన్నాభిప్రాయాన్ని ప్రకటించారు. (వి. వి)

మన దేశంలోని పశ్చిమఖండంలో వున్న ముడిఇనుమును కొంటూన్న ఇటలీ ప్రతిపాదనను భారత ప్రభుత్వం యింకా పరిశీలించుతున్నదని లోక్‌సభలో వాణిజ్యమంత్రి తెలిపారు.

సోవియట్-అమెరికా సంప్రతింపులు

ఏస్థాయిలోనైనా సరే ప్రారంభించాలని అడిలయ్ స్టీవెన్సన్ ఉద్ఘాటన

చికాగో, నవంబరు 24

"ఏస్థాయిలోనైనా సరే అమెరికా ప్రభుత్వం సోవియట్ ప్రభుత్వంతో సంప్రతింపులను ప్రారంభించాలి" అని అమెరికా డెమోక్రటిక్ పార్టీ ప్రముఖుడు అడిలయ్ స్టీవెన్సన్ నేడు చికాగోలో ఒక టెలివిజన్ ప్రసంగంలో అన్నారు.

స్టీవెన్సన్ లోగడ అమెరికా అధ్యక్ష ఎన్నికలలో ఐసెన్‌హోవర్‌తో పోటీపడి ఓడిపోయారు.

మొన్న కేసవిలో ఈయన భార్యా పుత్రులతో సోవియట్‌లో విస్తారంగా పర్యటనకేగి వచ్చారు. తన పర్యటన జ్ఞాపకాలను వివరిస్తూ ఆయన ఈ దిగువ విషయాలు తెలిపారు:

అమెరికన్లు ఎలాఅయితే యుద్ధాన్ని కోరడంలేదో అదేవిధంగా రష్యన్లు కూడా యుద్ధాన్ని కోరడంలేదు.

శాంతిసాధనకు మార్గం పరస్పర సంప్రతింపులు. ఏ స్థాయిలోనైనా సరే సోవియట్‌తో మనమీ సంప్రతింపులు జరపాలి.

సోవియట్ తరఫున సమస్యల్ని ఎలా విషయాన్ని అమెరికా గుర్తించి తీరాలి అప్రతిపదిక పైనే అమెరికా సోవియట్‌తో సహజీవనం సాగించాలి. తప్పదు.

సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ నాకు సరిజామనిషి. మహా బుద్ధిశాలి. పెద్ద మేధావి కూడా. చాలా సమర్థుడు. ఆయన అమెరికా సందర్శించాలనేది నా అభిలాష.

పబ్లిక్ సర్వీసు పరీక్షలు

లోక్‌సభకు కమిషన్ నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, నవంబరు 24

నింపవలసిన ఉద్యోగాలు చాలా తక్కువగా వుండగా యూనియన్ పబ్లిక్ సర్వీసుకమిషన్ వారు నిర్వహించుతున్న పోటీపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య చాలా హెచ్చుగా వున్నదని పబ్లిక్ సర్వీసు కమిషన్ వారి 1957-58 నివేదికలో పేర్కొన్నారు.

కమిషన్ నివేదికను శాసనసభ్యులకు లాఖ సహాయమంత్రి శ్రీదాతార్ నేడు లోక్‌సభకు సమర్పించారు.

1700 ఉద్యోగాలు వుండగా వాటికోసం నిర్వహించబడిన పోటీ పరీక్షలకు 56,956 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

రూర్కెలా ఉక్కు కర్మాగారం:

జర్మన్ కంట్రాక్టర్ల అలసత్వం వలన నిర్మాణంలో జరుగుతున్న జాప్యం

(రూర్కెలా ఉక్కు కర్మాగారంలో మొదటి బ్లాస్ట్ ఫర్నేస్ ఈ సంవత్సరానికి ప్రారంభమవుతుందని అధికారులు అంటున్నారు. కాని జర్మన్ కంట్రాక్టర్ల అలసత్వ ఫలితంగా జరుగుతున్న జాప్యంవలన ఆ విధంగా సాధ్యం కాకపోవచ్చు. (ఇందుకు సంబంధించిన పి. టి. ఐ. వార్తను, ఉక్కుకర్మాగారం గురించిన వివరాలను ఈనెల 16 వ తేదీ విశాలాంధ్రలో ప్రకటించాము. ఇప్పుడు మా ప్రత్యేక విలేఖరి వ్యాసాన్ని ఈ దిగువ యిస్తున్నాము.)

ప్రభుత్వ రంగంలో మొట్టమొదట తలపెట్టిన రూర్కెలా ఉక్కు కర్మాగారం.

రూర్కెలాలో ఉక్కు ప్లేట్లు, రేకులు ప్రధానంగా తయారవుతాయి. భిలాయ్‌లో రైలు పట్టాల ఇతర యంత్ర పరికరాలు తయారు, అవుతాయి. దుర్గాపూర్‌లో రైలుబండ్లు యిరుసులు, ఉక్కు స్లీపర్లు, తేలికరకం వ్యాపారసామాగ్రి తయారవుతాయి. రూర్కెలా ఫ్యాక్టరీ ప్రత్యేకత ఏమంటే మనదేశంలో మొదటిసారిగా 110 అంగుళాల వెడల్పుగల ఉక్కు ప్లేట్లు తయారుచేయడం.

1953 లోనే భారత-జర్మనీ దేశాల మధ్య ఈ రూర్కెలా ఉక్కు కర్మాగారం నిర్మాణంగురించి ఒప్పందం కుదిరింది. మొదట 8½ లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేసేవిధంగా దీనిని నిర్మించాలనుకున్నారు. ఆ తరువాత 10 లక్షల టన్నుల ప్రమాణానికి పెంచారు. ఈ ఉక్కు కేంద్రం నిర్మాణంలో జాప్యానికి ఈ అంచనాలు మారడమే కారణమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అసలు కారణాలు వేరే వున్నాయి.

ఈనెల 4 వ తేదీన మేము మూర్కెలా వెళ్లినప్పుడు రెసిడెంట్ డైరెక్టరు శ్రీ గణపతి చెప్పిన విషయాలను గమనించితే నిర్మాణం జరుగుతున్న జాప్యానికి అసలు కారణాలు బోధపడతాయి.

క్రుప్, డెమాగ్ అనే రెండు పెద్ద జర్మన్ కంపెనీలు ఈ ఉక్కు నిర్మాణ కేంద్రానికి కావలసిన పెట్టుబడి, సాంకేతిక సహాయం యివ్వడానికి, ఈ రెండు కంపెనీలు కలిసి ఒక 'కంసైన్'గా వ్యవహరించడానికి నిర్ణయం జరిగింది.

అయితే మొత్తం నిర్మాణానికి కంటే బాధ్యత వీరిదికాదు ఉక్కు కేంద్రంలో కొన్ని భాగాల నిర్మాణం బ్రిటిష్ తయారు పెట్టుబడిదారులకు అంతర్జాతీయ కంపెనీకి యిచ్చారు అదేవిధంగా మరికొన్ని భాగాలవారు, భారత కంట్రాక్టర్లు మొత్తం 35 రకాల కంట్రాక్టర్లు ఈ ఉక్కు కేంద్రంలో ఉన్నట్లు శ్రీ గణపతి తెలియజేశారు నిర్మాణంలో కలిసి ఒకరికి (బ్యాకెజీలో) యివ్వడం జరగలేదని అన్నారు.

ఇక్కడ ఉన్న 35 రకాల కంట్రాక్టర్లకు తిరిగి ఇక కంట్రాక్టర్లు, వారి క్రింద చిన్న కంట్రాక్టర్లు ఉన్నారు. ఈ విధంగా మొత్తం బాధ్యతంతా ఒకరిమీద వారు అరికి వారు మరికొందరికి విభజించడంవలన ఒకరి కొకరికి సమన్వయం ఉండటం లేదనీ, భారతీ ప్రభుత్వం తరఫున నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరిపించ వలసిన ఉద్యోగులకిది పెద్ద తలనొప్పిగారయారైందనీ శ్రీ గణపతి అన్నారు. ముఖ్యంగా జర్మన్ కంట్రాక్టర్ల వలన జాగుజరుగుతోందనీ, అందులో క్రుప్, డెమాగ్ కంపెనీలతో మాట్లాడటానికి, ఈ సందర్భాలలో పద్ధతులను విడనాడి అనుసరిస్తున్న ప్రకారం నిర్మాణంసాగించవలసిందిగా చెప్పడానికి జర్మనీ పెట్రోలియం శాఖవారే తిరిగివచ్చారనీ శ్రీ గణపతి తెలియజేశారు. భిలాయ్ ఉక్కు కేంద్రం నిర్మాణ బాధ్యత సోవియట్ ప్రభుత్వం స్వయంగా వహించడంవలన ఈ బాదరబందీలు ఏమీ లేవనీ, అనుకున్నప్రకారం అక్కడ పని సాగిపోతున్నదనీ శ్రీ గణపతి అన్నారు.

ఒకరిమీద ఒకరు ఫిర్యాదులు

రూర్కెలాలో జర్మన్ కంట్రాక్టర్లు, భారతీయ కంట్రాక్టర్ల పనులు పరస్పరం జరగక పోవడానికి బాధ్యతను ఒకరిమీద మరొకరు నెట్టుకుంటూండటం పరిపాటిగా ఉందన్నారు. తాను కొద్ది నెలల క్రితమే ఈ రెసిడెంట్ డైరెక్టరు పదవీ బాధ్యత స్వీకరించానని, ఇక్కడ విషయాలను ఒక కొలికి తీసుకురావడంకోసం, అందరినీ ఒకే గమ్యం వైపు అంటే సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయడంకోసం కృషి చేస్తున్నానని అన్నారు.

ఇక్కడ ప్రస్తుతం 600 మంది జర్మనులు ఉన్నారు ఇందులో ఎక్కువమంది జర్మన్ మెకానిక్కులు. వారు కటుంబాలతో నివసించడం లేదు. హాస్టల్లోనే నివసించుతున్నారు. వీరిని అదుపులో ఉంచడం, నియమికంగా పనిచేయించడం సాధ్యం కావడంలేదని మాకు తెలిసింది. వీరి ప్రవర్తన గురించిన ఫిర్యాదులుకూడా కొన్ని విన వచ్చాయి.

మేము వెళ్ళడానికి కొద్దిగంటల ముందే ఒక రాత్రి రు 27 వేల విలువగల కేబుల్స్‌ను ఎవరో ఎత్తుకు పోయారు. ఒక పెద్ద క్రేన్ ఇందువలన పనిచేయకుండా మూలపడింది.

ఇదివరకు జడచర్లలో ఒక కొత్త ఉంటనే రెసిడెంట్ డైరెక్టరు స్వయంగా అంగీకరించారు. నిపుణులైన కార్మికులు పై ప్రాంతాలనుండి వచ్చినవారు శారీరక శ్రమచేసే కార్మికులు ఒరియా ప్రాంతంవారు. కంట్రాక్టర్ల దోపిడీకి ఎక్కువగా గురి అవుతున్నది శారీరక శ్రమచేసే కార్మికులవడం వలన వీరిలో ఎక్కువ అసంతృప్తి వ్యాపించింది. ఈ అసంతృప్తిని అవకాశంగా తీసుకొని కొద్ది కాలం క్రితం యిక్కడ ఒరియా - ఒరియాయేతర తరవులను స్వార్థపరులు రెచ్చగొట్టారు. వివరణ యిది కొట్లాటలకు కూడా దారితీసింది. ఉక్కు కేంద్రంలోని అధికారులపట్ల స్థానిక ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ప్రస్తుతం ఉన్నట్లు మాకు తెలిసింది. కంట్రాక్టర్లు చేసే అన్యాయాలను అరికట్టి స్థానిక కార్మికులకు తగు న్యాయం సమకూర్చి వుంటే అధికారులు స్థానికప్రజల సహకారం నిరాకరణ స్థితిని ఎదుర్కోవలసిన అవసరంవుండేదికాదు.

"ఉక్కు కేంద్రం పనిచేయడం ఒకరోజు ఆలస్యమైందంటే దేశానికి రు 10 లక్షల రూపాయల ఆదాయం నష్టపడుతుంది. ఈ విషయాన్ని ఇక్కడి ప్రజలెవరూ గుర్తించడం లేదు" అని రెసిడెంట్ డైరెక్టరు శ్రీ గణపతి అన్నారు. ఏదీఏమైనప్పటికీ ఈ సంవత్సరం ఆఖరున అనగా డిసెంబరు నెలలో మొదటి బ్లాస్ట్ ఫర్నేస్ పని ప్రారంభించుతుందని అన్నారు. కాని ఉక్కు కేంద్రం పనితీరు చూసినవారికి ఆ విశ్వాసం కల్గడంలేదని మాకు తెలిసింది. కేంద్ర మంత్రులుకూడా అది సాధ్యంకాదని అనుమానిస్తున్నట్లు తెలిసింది. 1959 జూలైనాటికి గాని మొదటి 'బ్లాస్ట్ ఫర్నేస్' పని ప్రారంభించడం సాధ్యంకాదని తెలుస్తోంది.

రూర్కెలా ఉక్కు కర్మాగారం నిర్మాణానికి రు 170 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఈ జాప్యంకలవకపోతే, ఈలోగా ధరలు పెరిగినందువలనకాని మొత్తంనిర్మాణం భూర్తిఅయ్యేసరికి రు 300 కోట్లు అవుతుందని అధికారులు మాకు తెలియజేశారు.

'విశాలాంధ్ర' ప్రత్యేక విలేఖరి

శ్రీ పరకాల పట్టాభి రామారావు

శాసనసభ ప్రశ్నోత్తరాలు:

వైద్యకళాశాలలకు కేంద్రం సహాయం

హైదరాబాద్, నవంబరు 24

కేంద్రప్రభుత్వం ఆంధ్రలో ప్రస్తుతంఉన్న వైద్యకళాశాలలను విస్తరింపజేయడానికి, ఇక ప్రారంభించనున్న వాటికి సహాయం చేయడానికి అంగీకరించిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనసభలో తెలియజేశారు. కేంద్రం ఆమోదంతో ప్రారంభించినవాటికి మాత్రమే ఇది వర్తించుతుంది. వీటి ప్రాథమిక ఖర్చులో నూటికి 75 వంతులు, రోజువారీ ఖర్చులో నూటికి 50 వంతులు భరించుతామని కేంద్రం చెప్పినట్లు శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ శాలిరెడ్డి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం యిస్తూ కొత్త వైద్యకళాశాల స్థాపన ప్రాథమిక ఖర్చులో కేంద్రం రు 80 వేలు యివ్వడానికి రోజువారీ ఖర్చులో ఒక్కొక్క విద్యార్థికి 58 వేలు చొప్పున యివ్వడానికి అంగీకరించిందన్నారు.

ప్రస్తుతం ఉన్న వైద్యకళాశాలలను విస్తృతం చేయడానికి ప్రాథమిక ఖర్చులోగా రు 60 వేలు, రోజువారీ ఖర్చులోగా విద్యార్థి ఒక్కంటికి రు 8 వేలు యివ్వడానికి కేంద్రం నిర్ణయించినట్లు మంత్రి తెలియజేశారు.

రాష్ట్రంలో ఈ సహాయాన్ని వినియోగించుకుంటున్నదా అని అడిగిన ప్రశ్నకు 1956-57 లో గుంటూరు వైద్య కళాశాలకు సహాయం తీసుకున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజికి సహాయం అడిగామనీ, మూడవ ప్రణాళిక కాలంలోగాని, అంతకు ముందుగాని, వరంగల్‌లో వైద్యకళాశాల స్థాపనకు యత్నిస్తున్నామని అన్నారు.

ఆస్పత్రులు

రాష్ట్రంలోని ఆరు కాలూకా వైద్యశాలల స్థాయిని హెచ్చించామని ముఖ్యమంత్రి, శ్రీ డి. హనుమంతరావు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ అన్నారు.

జిల్లా కేంద్ర ఆస్పత్రులలో పడకలను హెచ్చించే సూచన ఏమైనా ఉందా అని శ్రీ పి. గున్నయ్య అడిగిన ప్రశ్నకు తెలంగాణాలోని అయిదు జిల్లా ఆస్పత్రులలో 203 నుండి 863 కు పడకలను హెచ్చిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

ఇదిగాక జడచర్లలో ఒక కొత్త ఆస్పత్రి, ప్రొద్దుటూరులో 12 పడకలతో ఒక వార్డు ఈ సంవత్సరంలో నిర్మిస్తారని మంత్రి అన్నారు.

కరీంనగర్ జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని పనివారికి గృహనిర్మాణంకోసం ఒక్కొక్క 17 ఎకరాల రూపాయలను మంజూరుచేసినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

వాణిజ్య పంటలపై స్థానిక సెస్సులు

వాణిజ్య పంటలపైకూడా స్థానిక సెస్సులు వసూలుచేయవలసిందిగా ఉత్తర్వులు జారీచేశామని శ్రీ పల్లంకి విశ్వేశ్వరరావు, శ్రీ బి. వి. కేశయ్యగార్లు అడిగిన ప్రశ్నకు రెవెన్యూమంత్రి శ్రీ కోటా వెంకటరావుగారు సమాధానం యిచ్చారు. పన్నులకు రెమిషన్ యిచ్చితుంటే ప్రత్యేక ఎకౌంటు ఖచ్చితంగా ఎంత ఉంటుందో అందులోనే ఈ స్థానిక సెస్సులను జమ చేస్తారని మంత్రి అన్నారు.

చెరువులకు మరమ్మతు

వర్షాలకు పొంగి పైబడ్డట్టలకు ప్రమాదం తెస్తాయని భావించబడిన చెరువులను తెలంగాణా ప్రాంతంలో 324, ఆంధ్రజిల్లాల్లో 519 చెరువులను ఇంతవరకు సర్వేచేసినట్లు మంత్రి చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో 172 చెరువులను ఇంకా సర్వే చేయవలసి ఉందన్నారు.

హిందీ నిర్బంధం

ఎస్. ఎస్. ఎల్. సి. 1959 పరీక్షలకుండి హిందీ నిర్బంధ పాఠ్యాంశంగా పరిగణించవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని విద్యామంత్రి ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

శాసన సభ్యుని మృతికి సంతాపం

హైదరాబాద్, నవంబరు 24

నేడు ఆంధ్ర శాసనసభ సమావేశం కాగానే ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు లేచి సంఘాల నియోజకవర్గ సభ్యుడైన శ్రీ రామిరెడ్డిగారి మరణానికి సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం ప్రతిపాదించారు.

సంజీవరెడ్డిగారు తీర్మానం పై ప్రసంగించినతర్వాత శ్రీ సుందరయ్య, ఆర్. బి. కృష్ణమరాజు, వాసిలాల గోపాలకృష్ణయ్య, రన్నసభాపతి, గౌరులచ్చన్నగార్లు ప్రసంగించారు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత సభ శ్రీ రామిరెడ్డిగారి మృతికి సంతాపచిహ్నంగా అరగంట వాయిదా పడింది. (వి. వి)

యూరేనియం రహస్య బంగారం

పాక్ సైనికాధికారుల స్వాధీనం

కరాచీ, నవంబరు 24

కరాచీకి సుమారు పదిమైళ్ళ దూరంలో సముద్రతీరాన ఉన్న సుహాల్లోనూ, సుప్పల్లోనూ, రహస్య బంగారం నిలవ సుమారు పదిమంది సుడిపుణులు పాక్ సైనిక బలగాధికారులకు పట్టుబడింది. ఈ బంగారం విలువ సుమారు రు 32 లక్షల రూపాయలు.

ఈవిధంగా ఈ సైనికాధికారులు తీనితో ఇప్పటికి మొత్తం యూరేనియం పుణుకుల రహస్యబంగారం పట్టుబడింది. మొత్తం విలువ సుమారు రెండుకోట్ల రూపాయలు.

రంగూన్, నవంబర్ 24

బైరా, బర్మా దేశాల మధ్య గల సరిహద్దు సమస్యల విషయమై తుది పరిష్కారం తేల్చుకోడానికి బర్మా మాజీ ప్రధాని యూనూ త్వరలో పెకింగ్ వస్తున్నారు. ప్రస్తుత రాష్ట్రాధ్యక్ష ప్రధాని జనరల్ నెవిన్ కూడా పెకింగ్ తరువాత వస్తున్నారని నేడిక్కడ వెల్లడి అయింది.

స్మారకసత్యాగ్రహం

ఉధృతంగా సాగించడానికి గుజరాత్ పరిషత్ నిర్ణయం

అహమ్మదాబాద్, నవంబరు 24

గత రెండు రోజులుగా ఇక్కడ సమావేశమవుతున్న మహా గుజరాత్ జనతా పరిషత్ కార్యవర్గం "స్మారక సత్యాగ్రహాన్ని" ఉధృతపర్చాలని నిర్ణయించింది.

స్మారక చిహ్నాలకోసం సత్యాగ్రహం ప్రారంభమై ఇప్పటికి పంద రోజులు గడిచాయి.

కార్యవర్గం సభ్యులకు పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ హరిహర భాంబోర్జా వివరించుతూ ఇలా చెప్పారు:

కార్యవర్గం సత్యాగ్రహ ఉద్యమాన్ని సమీక్ష కనేందు పరిషత్ విజయం అందుకొని సత్యాగ్రహంలో పాల్గొన్న గుజరాతీ ప్రజలను అభినందించింది. ఉద్యమానికి ఇంకా వాలంటీర్లను రిక్రూట్ చేసుకోవడంకు జిల్లా కమిటీలు తమ కార్యక్రమాన్ని సాగించాలని కోరింది.

ఇప్పటివరకూ "స్మారక సత్యాగ్రహం"లో 1443 మంది వాలంటీర్లు అరెస్టు అయ్యారు.

గుజరాతీ భాషాసంస్థ కోసం జరిగిన ఆందోళన ఎందరో కాల్పులకు ఆహుతై వారల జ్ఞాపకార్థం నిర్మించిన స్మారకచిహ్నాలను పోలీసులు తొలగించారు ఇందుకు అసమ్మతిగా ఆగస్టు 17 వ తేదీనుండి మహాగుజరాత్ జనతా పరిషత్ సత్యాగ్రహం ప్రారంభించింది

కిరసనాయిల్ అమ్మకం

కొద్దిగా తగ్గించమని కంపెనీలకుప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ, నవంబరు 24

విదేశ మారకద్రవ్యం కొరత మూలంగా కిరసనాయిల్ అమ్మకాన్ని కొంతవరకు తగ్గించడానికి ప్రయత్నించవలసిందిగా దేశంలోని మూడు కంపెనీలను భారత ప్రభుత్వం గత సెప్టెంబరులో కోరిందని నేడు లోక్‌సభలో గనుల, మరియు చమురు మంత్రి శ్రీ కె. డి. మాలవియా తెలిపారు.

శ్రీమతి మహిదా అహమ్మద్ అడిగిన అవ్యవధి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ అంశాన్ని విధించిన తరువాత తమ రాష్ట్రంలో కిరసనాయిల్ కొరత ఏర్పడి దం అస్సాం ప్రభుత్వం ఫిర్యాదు చేసిందన్నారు. ప్రత్యేక పరిస్థితుల మూలంగా ఈనెల నుండి అస్సాం రాష్ట్రంలో కిరసనాయిల్ అమ్మకంపై ఎలాంటి ఆంక్షలు విధించడం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన దన్నారు.

ఉపప్రశ్నలకు మంత్రి మాలవియా జవాబు చెపుతూ దేశంలో కిరసనాయిల్ వాడకం పెరుగుతున్నదన్నారు. విదేశమారక ద్రవ్యం కొరత మూలంగా కిరసనాయిల్ అమ్మకాన్ని కొద్దిగా తగ్గించమని కోరి నప్పటికీ ప్రజలకు కిరసనాయిల్ కొరత ఏర్పడకుండా ప్రభుత్వం జాగ్రత్త తీసుకోగలదని హామీ యిచ్చారు.

వివాహం

విజయవాడ, నవంబరు 22

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ కె. వి. రావుగారి కుమార్తె జోయాకు, కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకా బురుజుల వాస్తవ్యులు శ్రీ సంబూరి నారాయణప్పగారి సోదరుడు డాక్టర్ ఆర్. చారికి నిన్నరాత్రి యిక్కడ వివాహంజరిగింది. వివాహసమయంలో పలువురు పెద్దలు శుభాశీస్సులను అందించారు. వరకట్నం లేకపోవడం ఈ వివాహంలో ఒక విశేషం.

కొత్తపలస బియ్యం, నూనె, మైకా కార్మికుల సమ్మె

కొత్తపలస, నవంబరు 20

1948 ఫ్యాక్టరీ చట్టాన్ని, అందుకు సంబంధించిన నిబంధనలను అమలు జరపవలసిందిగా నిరసనగా ఈనెల 5 వ తేదీనుండి కొత్తపలస బియ్యం, నూనె, మైకా కార్మికులు సమ్మె చేస్తున్నారు.

కొత్తపలస బియ్యం, నూనె మిల్లులలో 600 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరందరూ యూనియన్‌లో సభ్యులుగా చేరారు.

ఇప్పటికే కొన్ని ఫ్యాక్టరీలు చట్టప్రకారం రిజిస్టరు అయి వుండలేదు. 250 మంది కార్మికులు పనిచేస్తున్న మైకా ఫ్యాక్టరీలో పెద్దయెత్తున కార్మికులను తొలగిస్తున్నారు. ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొన్నవారు అనే నెపంతో కొందరిని తొలగిస్తున్నారు.

అందువల్ల చేరాల మార్గంలేక కార్మికులు సమ్మెకు దిగారు. మిల్లుగేట్లవద్ద ఫ్యాక్టరీగేట్లవద్ద, మైనింగ్ ప్రదేశంలోను సత్యాగ్రహం చేస్తున్నారు.

ఇత్తడి బేడల బెడద

వదలి, నవంబరు 22

తణుకు తాలూకా వదలి నుట్టు పట్ట పరిగ్రామాలలో జాలరుగోజుల నుండి బియ్యం వగైరా చిల్లర దుకాణదారులు యిత్తడి బేడలను చెల్లనేరవని చెడు ప్రచారం చేస్తూ ప్రజలను చాలాయిబ్బంది పెట్టుచున్నారు.

రేడియో

గురువారం, నవంబరు 27

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతం; 6.40 భక్తిరంజని; 7.0 తె. వా; 7-15 మన్నాంగి ఆంజనేయులు: నాదస్వరం; 7-45 సంగీతశిక్షణ; మధ్యాహ్నం: 1-0 మద్రాస్‌నుండిరిలే; 1-30 బడే గులామ్ అలీఖాన్; 1-50 తె వా; 3-0 మా. పా. విద్యార్థులకు; 3-30 మన్నంగి ఆంజనేయులు: నాదస్వరం; 3-45 హైద్రాబాద్‌నుండిరిలే; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 హైద్రాబాద్‌నుండిరిలే; 9-40 గాత్రసంగీతము; 9-15 పంచవర్ష ప్రణాళికపై పాటలు; 9-30 హైద్రాబాద్ నుండి రిలే; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ (బి)

ఉదయం: 6-30 సుప్రభాత్; 7-0 తె వా; 7-15 విజయవాడనుండి రిలే; మధ్యాహ్నం: 12-30 శాస్త్రీయ సంగీతం; 1-0 పి. పుష్పస్వామి: వయోలిన్; 1-30 భజన్ గీత్; 1-50 తె. వా; 2-10 టి. ఎన్ రాజరత్నంపిళ్ళై: నాదస్వరం; 2-20 కర్ణాటక బాండ్: జగ్గయ్యపేట శారీ సాహెబ్ బృందం; 2-50 వయోలిన్; 3-0 విజయవాడ నుండిరిలే; 3-30 విశాఖ సంగీతం; 3-45 ఉ.పా విద్యార్థులకు; సాయంత్రము: 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7- తె. వా; 7-15 రాష్ట్రాభివృద్ధి గోష్ఠి; 7-30 పుస్తక సమీక్ష; 9-15 లలిత్ సంగీత్; 9-30 అఖండభారత దూరక శాస్త్రీయము; 10-30 సమాప్తి

బజారు ధరలు

విజయవాడ, నవంబరు 25

[మధ్యాహ్నం 4 గం॥ కి పరకు]

బంగారం ధరలు

నేలమి:	పాట్లా	118	8 0
	మామూలు	112	8 0
	నవరసు	75	0 0
వెండి:	100 తులములకు	186	0 0
	తులము	1	14 6

ధాన్యం ధరలు

24 పౌండ్లకు	రు.	30	0 0
కంకణాలు		28	8 0
12 పౌండ్లకు		27	8 0
అక్కర్లు		26	12 0
తువరు		26	12 0
శెనగపప్పు		26	0 0

బియ్యం ధరలు

24 పౌండ్లకు	రు.	71	0 0
కంకణాలు		64	0 0
12 పౌండ్లకు		61	8 0
అక్కర్లు		61	0 0
తువరు		60	8 0
శెనగపప్పు		60	8 0

అవరాల ధరలు

మినుములు 240 పౌ॥		49	8 0
కందులు		64	0 0
పచ్చపెసలు (పెట్టిన)		61	0 0
పెసరలు (తేలవారి)		58	0 0
పెసరలు (సంబాలు)		51	8 0
ధనియాలు (26 పౌండ్లకు)		24	0 0
ఉలవలు		52/-	54 0 0
ఆముదాలు		42	8 0
నంచదార (ఉయ్యూరు)		104	8 0
కొబ్బరినూనె డబ్బా		40	12 0
వెల్లుల్లి తుణుగు		11	8 0
బెల్లం	పాతది	4-0-0	5 12 0
మిర్చి	,,	19-/	24 8 0
పసుపు	,,	1-6/-	2 10 0
చింతపండు	,,	5-0-0/-	6 8 0
నువ్వులనూనె	,,		84 0 0
పేకరసపప్పు 177 పౌ॥			
జగ్గయ్యపేట	కొత్తపప్పు	58	8 0
	కోదాడ	58	0 0
నూనె తుణుగు		17	0 0
,, కేన్ 160 పౌండ్లు		21	10 0
కొబ్బరికాయలు 1000 పౌండ్		225	0 0
,,	కొత్త	183	0 0
నంచులు 100		101	12 0
డిటో ఫార్వర్డ్ నవంబరు		94	4 0
కవుడు 1 వ పట్టు		10	0 0
కవుడు 2 వ పట్టు		11	8 0

మానుకోట తాలూకాలో కాంగ్రెస్ భూస్వాముల దౌర్జన్యాలు

తాలూకా కమ్యూనిస్టుకమిటీ మహాసభలో కార్యదర్శివిమర్శ

మానుకోట, నవంబరు 24

మానుకోట తాలూకా వృత్తియ కమ్యూనిస్టుపార్టీ మహాసభ 17, 18 తేదీలలో కొర్విలో జరిగింది. మహాసభకు 110 మంది డెలిగేట్లు 30 మంది పరిశీలకులు ప్రతినిధులు వచ్చారు. శ్రీ యస్. రామనాథం ఎర్రజండా ఎగురవేయుటతో మహాసభ ప్రారంభం అయింది. తరువాత ప్రతినిధులు మృతవీరుల స్మారకానికి పుష్పాంజలి సమర్పించారు.

మహాసభకు శ్రీయుతులు సీతారామయ్య, దాసరి వెంకటరామయ్య, అబ్దుల్లాగార్లు అధ్యక్షత వహించారు.

శ్రీ యస్. రామనాథం గారు అమృతసర్ మహాసభ తీర్మానాలను, మద్రాసులో జరిగిన జాతీయ కౌన్సిల్ తీర్మానాలను సామాన్యంగా వివరించారు తాలూకా మహాసభకు ఇంతమంది ప్రతినిధులు రావటం, తాలూకా ఉద్యమం పురోగమిస్తున్నందుకు తార్కాణమని అన్నారు.

శ్రీ తీగల సత్యనారాయణరావు (జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి) జాతీయ పరిస్థితులు, పంచవర్ష ప్రణాళికలోని లోటులు, జిల్లాపార్టీ పరిస్థితులు వివరించారు. సభ విజయవంతంగా జరుగుచున్నందుకు అభినందనలు తెల్పుతూ కొన్ని నిర్మాణసమస్యలు తడిమినారు.

తరువాత శ్రీ కొండపల్లి గోపాలరావు తాలూకా రిపోర్టు ప్రవేశపెట్టారు. ఈ మూడు సంవత్సరములలో విశాలాంధ్ర ఉద్యమం, పంచాయితీబోర్డు, డోర్నకల్ మునిసిపల్ ఎన్నికలు, జనరల్ ఎన్నికలు, కొందరు పటేళ్లు పట్వారీల వ్యతిరేకంగా నడిపిన ఉద్యమాలు, పీటన్నిటిలో తాలూకా పార్టీ నిర్వహించిన పాత్ర వివరించారు. మొదటి జనరల్ ఎన్నికల నుండి కాంగ్రెసు భూస్వాములు తమ పెత్తనాలు నిలబెట్టుకొనుటకు జరుపుచున్న కొన్నిన్యాయాల పంచాయితీ ఎన్నికల్లోనూ జనరల్ ఎన్నికలలోనూ కాంగ్రెసు వారు ఒడిగట్టిన గుండా చర్యలు ప్రజలపై సాగించిన తుపాకి కాల్పులు మొదలగు వివరములు పరిశీలించేస్తూ, తాలూకాలో అరాజక పరిస్థితులు సృష్టించింది అధికారంలో వున్న కాంగ్రెసు జాకేసనీ దీపదువులే కాలు జైటపడుచున్నవని ఈ అరాచక చర్యలు అరికట్టించి శాంతిని నెలకొల్పుటకై తాలూకాలోని ప్రజా స్వామికవాదులను, ప్రజలను సమీకరించాలని అన్నారు. తాలూకాలో ప్రజలకున్న సమస్యలవాటిని తీర్చుటకు చేయవలసిన పనులు ప్రజాసంఘాల నిర్మాణం, పార్టీ నిర్మాణాన్ని కట్టుదిట్టం చేయుటమున్నగు విషయాలు చేర్కొన్నారు. వీటిపై చర్చజరిపిన తరువాత కొత్తగా ఏర్పడే తాలూకా కౌన్సిల్ ఈ నివేదికకు తుది స్వరూపం యివ్వాలని మహాసభ తీర్మానించింది.

తరువాత 49 మంది కౌన్సిల్‌లో 18 గురిలో తాలూకా కమిటీ ఎన్నిక అయినది. తాలూకా కమిటీ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నిక అయినారు.

(1) కొండపల్లి గోపాలరావు, (2) దాసెపల్లి రామచంద్రారెడ్డి, (3) పిప్పళ్ళ వెంకటరామయ్య, (4) చిన్నయ్య, (5) లక్ష్మీనారాయణ, (6) కట్టు యల్లు, (7) సోలి వీరస్వామి, (8) దొడ్డ జగ్గయ్య, (9) కావరిల్లి, (10) చింతకాయల రాములు, (11) రాజు, (12) కపటాల పుల్లయ్య, (13) దాసరి వెంకటరామయ్యగార్లు.

కార్యవర్గంగా కొండపల్లి గోపాలరావుగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

18 వ తేదీన శ్రీ చెన్నయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ యస్. రామనాథం, తీగల సత్యనారాయణరావు, శ్రీ గోపాలరావుగార్లు ప్రసంగించారు.

ప్రతినిధులసమావేశంలో పాల్గొన్న తీర్మానాలు స్వాప్ అయినవి.

సైదర్ ఇర్రిగేషన్ పనులు కంటూరు పాలెం వెళ్ళేట్టు ఎత్తు పంచాలని గుత్తేదారుకట్టుకు ఇవ్వకపోవు కాల్వలు తీయాలని యిరకర సైదరు ఇరిగేషన్ పనిచేయాలనీ, జిల్లా యిరిగేషన్ కమిటీలలో తాలూకా కమ్యూనిస్టు ప్రతినిధులను తీసుకోవాలని, పేకరసపప్పు వేయరాదని, తాలూకాలో కాంగ్రెసు భూస్వాములు సాగించుచున్న గుండా చర్యలు అరికట్టించాలని, ఆటం హైడ్రోజన్ బాంబులను నిషేధించాలని, గోదావరి ప్రాజెక్టు నిర్మాణంకు పూనుకోవాలని మొదలగు తీర్మానాలు చేశారు.

తరువాత గార్ల పీరేశలింగం వసతి గృహం బాలబాలికలకోసం కాటకం ప్రదర్శించారు. నిజాతాలూకా కృష్ణారెడ్డి దళం రుద్రపుకేళి బుర్రకథ కడు రమ్యంగా చెప్పారు.

భూస్వాములచే భూమి విక్రయాలు

ముఖ్యమంత్రికి భారతసేవక్ సమాజ్ కార్యకర్త వినతిపత్రం

సామర్లకోట, నవంబరు 20

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆర్థికమంత్రి, శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులకు నవంబరు 17 న సామర్లకోట వచ్చారు.

ఈ సందర్భంలో తూర్పుగోదావరి జిల్లా భారతసేవక్‌సమాజ్ కార్యదర్శి శ్రీ రామలింగప్రసాద్‌గారు ముఖ్యమంత్రికి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

"త్వరలో రానున్న భూసంస్కరణల దృష్టిలో నుంచుకొని చల్లపల్లి రాజా మున్నగు పెద్ద పెద్ద భూస్వాములు తమకున్నల భూమిని అమాయకులగు రైతులకు అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. సెప్టెంబరు 18 న హైద్రాబాదులో పత్రికా విలేకరుల గోష్ఠిలో రెవెన్యూమంత్రి మాట్లాడుతూ మునగాల రాజా అమ్ముతున్న భూములు, అమ్మకాలు చెల్లనేరవని, కొనేవారే ఉత్తరోత్తరా నష్టపడవలసియుంటుందని, హెచ్చరించి వున్నప్పటికి చల్లపల్లిరాజాగారు అమాయక ప్రజలు మధ్యవరచి ఇప్పటికీ భూములను విక్రయించ ప్రయత్నిస్తున్నారు.

"భూ సంస్కరణల మూల సూత్రానికి త్వరలో ప్రవేశపెట్టనున్న శాసన ప్రయోజనానికి, ఇట్టి చర్యలు విఘాతం కలిగిస్తున్నాయి. కాబట్టి వెంటనే ప్రభుత్వం విక్రయాలను రద్దుచేయాలి. ముందు ఇటువంటి అక్రమాలను నిషేధిస్తూ ఆర్డినెన్సు జారీ చేయాలి" అని కోరారు.

సూతక్కి కమ్యూనిస్టు కార్యకర్తల ఆదర్శతృప్తి

సూతక్కి, నవంబరు 22

గుంటూరు తాలూకా సూతక్కి గ్రామ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన పార్టీ కార్యకర్తలు 25 మంది, ఆదిరలో పడిపోయిన ఎలిమెంటరీ స్కూలు పాకను 3 రోజులు శ్రమపడి 200 రూపాయలు కూలి విలువ చేసే క్రొత్తపాకను నిర్మించారు.

తణుకుతాలూకా కమ్యూనిస్టు మహాసభ

తణుకు, నవంబరు 20

తణుకులోని ఫ్యాక్టరీ ఏరియాను మినహాయించి పట్టణాన్ని మునిసిపాలిటీగా ప్రకటించి నందులకు ప్రభుత్వ చర్యను కర్షిస్తూ పందిరార, నూలు, ఎడవల్లి మిల్లుఏరియానుతణుకుమునిసిపాలిటీలో కలపాలనికోరుతూ పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ యిటీవల వేలిపెన్ను గ్రామంలో శ్రీ టి. సూర్యారావు, కోటిపల్లి అప్పన్న, మామిడిశెట్టి దాలయ్యగార్ల అధ్యక్షతను జరిగింది. తాలూకాలో వివిధ గ్రామాలనుండి 97 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ ఉద్దరాజు రామంగారు (యం. పి.) మద్రాసులో జరిగిన అఖిలభారత కమ్యూనిస్టు జాతీయ కౌన్సిల్ తీర్మానాలను అమృత్‌సర్ పార్టీ మహాసభ నిర్ణయాలను వివరించారు. జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ పెద్దిరెడ్డి రామారావుగారు అమృత్‌సర్ పార్టీమహాసభ రాజకీయ తీర్మానాన్ని వివరించారు.

తరువాతి తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వంక సత్యనారాయణగారు గత మూడు సంవత్సరముల పార్టీ కార్యకలాపాలపై రిపోర్టుయిచ్చారు. 25 మంది ప్రతినిధులు చర్చలో పాల్గొని కొన్ని సవరణలతో రిపోర్టును ఆమోదించారు. 61 మందితో కూడిన కౌన్సిలును ఎన్నుకొన్నారు.

తాలూకా కౌన్సిల్ సమావేశంలో వంక సత్యనారాయణగారిని కార్యదర్శిగాను, శ్రీ భూపతిరాజు సూర్యరాజు, కోటిపల్లిఅప్పన్న, డి. సోలమన్ రాజు, పతివాడ నరసింహమూర్తి గార్లను సెక్రటేరియట్ సభ్యులుగాను ఎన్నుకొన్నారు.

కో ఆపరేటివ్ సొసైటీలలో అమ్మోనియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో తీర్మానించారు.

ఏ ప్రాంతములో తోటలు ఎక్కువగా అగుపడు పీలున్నదో ఆ భూములను 'బి' షెడ్యూలుగా మార్చాలని, తాలూకాలో మునగు కాల్వలను త్రవ్వించాలని, చెట్లం ఉత్పత్తిదార్లనుండి అమ్మకపుపన్ను వసూళ్ళను ఆపుచేయించాలని, పనుపు ధర స్థిరముగా పుంచేటట్లు శ్రద్ధ తీసుకోవాలని, రాజేమన్ దాళీవా గ్రామములకు నీటిని పూర్తిగా సప్లయి చేసిన తరువాతనే అదనపు దాళీవాను యివ్వాలని, తణుకు చుట్టుప్రక్కల 5 పైళ్ళలోపు ఏరియాను రిజర్వు ఏరియాగా ప్రకటించి ఆ పనులను పూర్తిగా తీసుకొన్న తరువాతనే మిగిలినచోటనుండి అవసరమనుకొంటే తెచ్చుకొనేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు.

మహారాష్ట్రి ఏకీకరణ సమితి అధ్యక్షులైన శ్రీ బి. ఆర్. కుంతాన్‌కర్‌ను బెల్గాంలో అగస్టుచేశారు

గజ్వేలి తాలూకాలో "మామూళ్ల" వసూళ్లు

అరికట్టేందుకై కమ్యూనిస్టుపార్టీనిర్ణయం

గజ్వేలి, నవంబరు 22

గజ్వేలి తాలూకాలో గ్రామాధికారులు, మూల అధికారులనుకూడ కట్టుకొని రైతాంగమునుండి పన్నులు వసూలు చేయునపుడు రూపాయకు 2 అణాలనుండి 8 అణాలవరకు అదనంగా వసూలుచేసి అందరుకలిసి పంచుకొంటారు. డిసెంబరు 15 వ తేదీ నుండి పన్నులవసూళ్ళ సమయమున ఈ అక్రమపన్ను వసూళ్ళను వ్యతిరేకంగా, నిర్మాణయరంగ ఉద్యమాన్ని పాగంతి ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చి ఈ అక్రమ పన్నుల వసూళ్ళను ఆపునట్లు చేయించాలని గజ్వేలి కమ్యూనిస్టు కమిటీ నిర్ణయించింది.

గజ్వేలి తాలూకా కమిటీ సమావేశం ధర్మారెడ్డిపల్లిలో ఈనెల 16, 16 తేదీలలో జరిగింది.

సమావేశానికి శ్రీ ఆకట్ల రామచంద్రారెడ్డిగారు హాజరైనారు.

ధర్మారెడ్డిపల్లిలో రైతుసంఘం

ధర్మారెడ్డిపల్లె, నవంబరు 20

ధర్మారెడ్డిపల్లె గ్రామంలో 160 మంది రైతు సభ్యులతో రైతు సంఘం నిర్మాణం జరిగింది. శ్రీ రామ, శ్రీ 77 మంది కమిటీని ఎన్నుకున్నారు. శ్రీయుతులు సర్సిగాడు అధ్యక్షుడుగ, రాజిరెడ్డి కార్యదర్శిగ ఎన్నుకోబడ్డారు. రైతుసంఘ కార్యాలయాన్ని కూడ స్థాపించుకున్నారు.

16 వ తేదీ రాత్రి గ్రామములో బహిరంగసభ జరిగింది. శ్రీ ఆకట్ల రామచంద్రారెడ్డిగారు ప్రసంగించారు.

మెట్రిక్ పరీక్షకు కఠిన పాఠాలు

తొలగించాలని విజ్ఞప్తి

గుంటూరు, నవంబరు 16

ఆంధ్ర విద్యార్థుల, విద్యార్థినీ శ్రేయోభిలాషుల ఆందోళన ప్రచారము చెకండరీ బోర్డువారు ఎస్. ఎస్. యల్. సి. ఇంగ్లీషు పాఠ్యపుస్తకమునుండి కఠినమైన పాఠాలను తొలగించవలసిన వారిని ఆంధ్ర విద్యార్థి సమితి అభినందిస్తూ, అదే విషయంగా మెట్రిక్ విద్యార్థులకుకూడా ఆ భారాన్ని తొలగించవలసిందిగా ఆంధ్ర యూనివర్సిటీని కోరింది.

'ప్రజల మనసుల్లోంచి కేరళ ప్రభుత్వాన్ని వేరుపర్చలేరు'

కాకినాడసభలో సామర్లకోట మునిసిపల్ ఛైర్మన్ శ్రీ నారాయణమూర్తిగారి ప్రసంగం

కాకినాడ, నవంబరు 20

ప్రజల హృదయాలలోనుంచి కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని వేరు చేయడం ఎవరి తరమూ కాదని సామర్లకోట మునిసిపల్ ఛైర్మన్ శ్రీఉండవల్లి నారాయణమూర్తిగారు యిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ కౌన్సిల్ సమావేశం సందర్భంగా ఈ బహిరంగసభ యేర్పాటుచేయబడింది. శ్రీ సాక వెంకట్రావుగారు సభకు అధ్యక్షత వహించారు.

కాకినాడ రిక్షా సంఘ కార్యదర్శి శ్రీ చింతపల్లి అప్పారావుగారు మాట్లాడుతూ పోలీసువారు రిక్షా కార్మికులపై లేనిపోని కేసులుపెట్టి, యేలా హింసిస్తున్నారో తెలియజేశారు. కనీసం యిటువంటి అన్యాయాన్ని పోలీసు సూపరింటెండెంట్ వారి దృష్టికి తీసుకుపోగా అట్లా జరగకుండా చూస్తానని హామీ యిచ్చారని వారిహామీ నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం శ్రీ ఉండవల్లి నారాయణమూర్తిగారు ఉపన్యసిస్తూ కేరళ ప్రభుత్వం పాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కేరళలో ప్రతిపక్షాలు అభివృద్ధినిరోధక పద్ధతులను నిరసించారు. ప్రజల హృదయాలలోంచి కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని వేరుచేయ యెవరితరమూ కాదని హెచ్చరించారు.

సామర్లకోట మునిసిపల్ వ్యవహారాలలో అక్కడి కాంగ్రెసు భూస్వాములు, దోపిడీ వర్గాలు సాగించుచున్న అభివృద్ధినిరోధక పద్ధతులనుబట్టి బయటపడ్డాయి. భూస్వాములు రెండెడ్లబండ్లపై వేసిన పన్ను నుండి తాము మినహాయింపు పొందుటకు కొద్దిరుసుంగానున్న రెండెడ్ల బండ్ల కార్మికులను రెచ్చగొడుతున్నారు. కాకినాడ, పెద్దాపురం మునిసిపాలిటీలలో ఒక్కొక్క బండికి సంవత్సరంనకు రు 6 లు వసూలు చేస్తుంటే సామర్లకోట రు 5 లు మాత్రమే వసూలు చేస్తుంది. అయినా భూస్వాముల ప్రోద్బలంతో యీ అరాజకాన్ని లేవదీస్తున్నారు. అక్కడ భూస్వాములు ఈ రోజున కోతల కూలీలకు రేట్లు ఎక్కువ యిమ్మని అడిగితే యితరచోట్ల నుండి దొంగ కూలీలను లారీలమీద తెస్తున్నారు తీనినిబట్టి కాంగ్రెసు యితరపార్టీలు స్థానిక సంస్థలలోగాని రాష్ట్రాలలోగాని అధికారంలోకి వస్తే కాంగ్రెసు భూస్వాములకు జాతీయులకు యెంత కంటగిస్తాయో తేలిపోతున్నదని శ్రీ నారాయణమూర్తిగారు అన్నారు.

విజయవాడలో మాధ్యమిక విద్య సౌకర్యాలు

విజయవాడ, నవంబరు 24

నిన్న జరిగిన మునిసిపల్ కౌన్సిలు సాధారణ సమావేశంలో పట్టణంలో నిత్యం పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య కనుగుణ్యంగా మాధ్యమిక పాఠశాలల సంఖ్యను పెంచవలసిన అవసరాన్ని గుర్తిస్తూ, ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకొని, ఏ ప్రాంతాలలో పాఠశాలలు తరలించి, తగు సిఫారసులను డిసెంబరు 15 వ తేదీలోగా చేయవలసిందిగా ఆర్థిక ఉపసంఘాన్ని కోరుతూ తీర్మానించారు. సభకు 36 మంది కౌన్సిలర్లు హాజరయినారు. శ్రీ దక్షిణామూర్తిగారు అధ్యక్షత వహించారు.

ప్రతిసంవత్సరం పట్టణాల్లో అగ్నివరద ప్రమాదాలకు, అంటువ్యాధులకు గురవుతున్న పేదప్రజలకు వెంటనే తగు సహాయాన్ని అందించుటకుగాను "మైర్కన్ సహాయ నిధి" అను నిధిని ఏర్పాటు చేయాలనీ, యీసంవత్సరం రు 2000/- లు మునిసిపల్ ఫండ్సునుండి ఈ నిధికి విరాళంగా యివ్వాలని తీర్మానించారు. ఈ నిధి ఏర్పాటుకు జాతీయపార్టీవారు, సమితి నుండి వైదొలగిన వర్గం సభ్యులు వ్యతిరేకించారు.

గుంటూరుజిల్లా పెదకాకానిలోని కోదండ రామస్వామి జాతర్యమందలి వారు ఈ నెల 15 వ తేదీ రాత్రి శ్రీ వావిలాల సోమయాజులగారు "జాతరలు" అను వాటాలాన్ని ఏర్పాటు చేసి ప్రదర్శించారు.

వెంకట్రామా కంపెనీ వారిచే 15 మంది పనివారి బర్తరఫ్

విజయవాడ, నవంబరు 15

వెంకట్రామా అండ్ కో, ఎక్సుకేమనల్ వర్క్సు,(విజయవాడ) వారు అక్రమముగా 14 వర్కర్లను సర్వీసు నుంచి బర్తరఫు చేస్తూ, ఆర్డరు జారీచేశారు. ఇంచుమించు కొంత మందికి 10, 15 సంవత్సరముల సర్వీసు ఉంది. అయినప్పటికీ సీనియారిటీకూడా ఆలోచించకుండా ఏవిధమైన నోటీసు కూడా యివ్వకుండా బర్తరఫుచేయబడ్డ వర్కర్సు న్యాయంగా రావలసిన గ్రాట్యుయిటీ కొండలను మొత్తాలను ఇవ్వకుండా చాలాచిక్కులుపెట్టుచూ కాలయాపన చేస్తున్నారు.

ఈ కంపెనీవారు చట్టవిరుద్ధముగా అక్రమపు తొలగింపులు యిచ్చుటయేగాకుండా ఇతర బ్రాంచీలలోకూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వము యిటువైపున ఈ కంపెనీ వర్కర్లను అక్రమముగా తొలగించకుండా తగు చర్యలు తీసుకోవాలని పనివారు కోరుతున్నారు.

ప్రదేశ్ యువజనసదస్సు చిత్ర నిబంధనావళి

గుంటూరు, నవంబరు 21

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కమిటీ కన్వీనరు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణగారిలా వ్రాస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ యువజనసదస్సు గుంటూరులో డిసెంబరు 20, 21 తేదీలలో జరుగనున్నది. ఆ సదస్సు సందర్భంగా నిర్వహించే అఖిలాంధ్ర మిటీ చిత్ర నిబంధనావళి, ముసాయిదా విధాన ప్రకటనమాత్రం పూర్తి అయింది.

చిత్ర నిబంధనావళి, ముసాయిదా విధాన ప్రకటన కాపీలను యువజన, విద్యార్థి కార్యకర్తలు 15 పయిసాలకు నిలువలుగల పోస్టేజిస్టాంపులు "కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య, బ్రాడీపేట గుంటూరు" చిరునామాకు పంపించినచో అని అందజేయబడుతుంది."

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

హైద్రాబాద్, నవంబరు 20

రాష్ట్రప్రభుత్వం వచ్చే డిసెంబరు 29 నుండి 59 జనవరి 2 వ తేదీ వరకు మాత్రమణకు సంబంధించిన సాంకేతిక విషయాలలో పరీక్షలు జరుపుతోంది. ఈ పరీక్షలు కర్నూలు ప్రభుత్వ ముద్రణా కార్యాలయంలో జరుగుతాయనీ, విద్యార్థులు వారి వారి హాల్ టికెట్లు ప్రభుత్వ ప్రెస్ అసిస్టెంట్ డైరెక్టరునుండి తీసుకోవాలనీ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు తెలియజేస్తున్నారు.

'మోటారు రవాణా జాతీయకరణ ఆపివేయరాదు'

తూర్పు గోదావరిజిల్లా మోటారు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్సు యూనియన్ సమావేశం తీర్మానం

రాజమండ్రి, నవంబరు 21

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మోటారు రవాణా జాతీయకరణంలో సుప్రీంకోర్టుతీర్పు సూచించిన లోపాలు పెంటనే సవరించి ప్రభుత్వపరంగానే మోటారు రవాణా అమలు జరిపేటట్లు చూడాలని కోరుతూ నిన్న ఇక్కడ తూర్పుగోదావరి జిల్లా మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్సు యూనియన్ సర్వసభ్యసమావేశంలో తీర్మానించారు. శ్రీ జి. ఎస్. బాలాజీ దాసుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కె. వి. రెడ్డి, పి. వి. రామారావుగార్లు జిల్లారిపోర్టును, శ్రీ డి. పీర్రాజుగారు కాకినాడ బ్రాంచి కార్యకలాపాల రిపోర్టును ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు.

మోటారు రవాణా కార్మికుల స్థితి గతులపై త్రైపాక్షికరిపోర్టును అమలు జరపాలని, 1948 నాటి శ్రీ వెంకట్రామయ్య వార్డునను సరించి యిచ్చిన తీరకాలు యిప్పటి జీవిత ప్రమాణానికి అనుగుణ్యంగా మార్చాలని తీర్మానించారు.

ఇటీవల జిల్లాలో కార్మికులకు అనుకూలంగా యిచ్చిన కోర్టు తీర్పులను యజమానులు అమలు జరుపకుండా జాప్యం చేస్తున్నారు. గనుక ప్రభుత్వం తీర్పు అమలు జరిపేటట్లు చర్యలు వైకోవాలని తీర్మానించారు. వివిధ ప్రాంతాలు కలిపి మోటారు కేంద్రంగా వుంటూ, నిత్యమూ పదలాది ప్యాసింజర్లు ప్రయాణంచేసే రాజమండ్రి కేంద్రంలో మునిసిపాలిటీవారు బస్సు స్టాండు నిర్మాణంలో జాప్యం చేయడాన్ని నిరసిస్తూ వెంటనే ప్రయాణీకులకు సదుపాయాలతో కూడిన బస్సు స్టాండుల నిర్మాణానికి పూనుకోవాలని కోరారు.

రాజమండ్రి - కోటిపల్లి, రాజమండ్రి - కాకినాడ రూటులు గోదావరి కాలువల ప్రక్కన పడవడం - ప్రక్కనగల రోడ్ సరియైన రిపేరులేక, కొన్నిచోట్ల కాలువలకు రివిట్‌మెంటు అవసరమున్న చోటుకోసం పడు పలవ ప్రమాదాలకు గురికావలసి వస్తుందని, ప్రభుత్వంవారు ఈ రూటులలో అవసరమైన చర్యలు వైకోవాలని తీర్మానించారు.

వి. ఎల్. టి. యు. కంపెనీవారు మోటారు కాయలలో పనిచేయు పనివారికి ఫ్యాక్టరీయాక్టు వర్తింపజేయాలని, ఇతర పనివారలకువలే, వారికి అమలు జరపాలని కోరారు.

బెల్గాంలో సోమవారంనాడు 27 గురు మహారాష్ట్రి వాంఛీయులు సత్యాగ్రహంలో అరెస్టు అయ్యారు.

సభలు సమావేశాలు

గుంటూరు జిల్లా యువజనసంఘం కార్యకర్త సమావేశం ఈనెల 30 వ తేదీ 11 గంటలకు గుంటూరులో జిల్లా యువజనసంఘం ఆఫీసులో జరుగుతుంది.

* * *

భీమవరం తాలూకా యువజన సంఘం కార్యకర్తల సమావేశం భీమవరంలో డిసెంబరు 2 వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుంది.

* * *

ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుపార్టీ వృత్తిగత మహాసభ డిసెంబరు 1, 2, 3 తేదీలలో, ఖమ్మం తాలూకా నేలకొండపల్లిలో జరుగుతుంది. మహాసభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ రాజేశ్వర రావు పాల్గొంటారు.

మహాసభ తి 1-12-58 ఉదయం 9 గంటలనుండి ప్రారంభమవుతుంది. 3 వ తేదీరాత్రి జరుగు బహిరంగ సభలో అసెంబ్లీ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ రావి నారాయణరెడ్డిగారు ఉపన్యసిస్తారు. కోనూరు పున్నయ్య గారి "వాసిష్ఠ", బాలిక వృత్తులు, నాటికలు యితర వైజ్ఞానిక ప్రదర్శనలు జరుగుతాయి.

* * *

పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీనెల 28, 29, 30 తేదీలలో ఏలూరులో జరుగుతుంది. ఈ సమావేశానికి మద్రాసు కారి చంద్రశేఖరరావుగారు హాజరవుతారు.

* * *

నిజామాబాద్ జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యకర్తల సమావేశాలు డిసెంబరు 13, 14 తేదీలలో నిజామాబాద్ తాలూకా ఆంధ్రనగర్‌లో జరుగును. 13 వ తేదీ ఉదయం 8 గంటల నుండి కార్యకర్త సమావేశం, సాయంత్రము 4 గంటలనుండి కౌన్సిల్ సమావేశము జరుగును. కాబట్టి 12 వ తేదీ రాత్రికే కార్యకర్త సభ్యులు 13 వ తేదీ వుదయం 10 గంటలకు కౌన్సిల్ సభ్యులు నిజామాబాద్ తాలూకా ఆంధ్రనగర్‌కు తప్పక హాజరుకావాలి.

ఆంధ్రనగర్ నిజామాబాద్‌నుండి సంగారెడ్డిపోయే బస్సు రూట్‌లో వున్నది.

ఆంధ్రప్రద

కేరళలో చౌకదుకాణాలద్వారా 66 వేలటన్నుల బియ్యంసప్లయి

తిరువనంతపురం, నవంబరు 24

కేరళలో చౌకదుకాణాలకు తగినన్ని బియ్యం సరఫరా చేయడానికి అవసరమైనన్నిల్వలను ప్రభుత్వం సమకూర్చుతున్నదని ఆర్థిక మంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఆహార శాఖమంత్రి సభలో లేనందున ఆయన తరఫున శ్రీ అచ్యుతమీనన్ సమాధానం యిస్తూ దేశంలో బియ్యానికి కొరత లేదనీ, అయితే ధరలు మాత్రం విపరీతంగా పెరిగిపోయాయనీ అన్నారు.

మరో ప్రశ్నకు సమాధానంయిస్తూ ప్రభుత్వ వ్యాపారసంస్థ ప్రారంభించడానికి కేంద్రం ఆమోదం కోసం ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సంభాషణలు జరిగాయనీ ఫలితాలకోసం తాము ఎదురు చూస్తున్నామనీ అన్నారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో చౌకదుకాణాల ద్వారా సుమారు 66 వేల టన్నుల బియ్యాన్ని పంచామని ఆర్థికమంత్రి తెలియజేశారు. సబ్సిడీయిచ్చి చౌకధరకు ఈవిధంగా బియ్యం అందించడంవలన ప్రభుత్వానికి చాల డబ్బు ఎంతో ఇంకా లెక్కతేల్చలేదన్నారు.

పరిపాలనా సంస్కరణల కమిటీ నివేదిక

పరిపాలనా సంస్కరణల కమిటీ నివేదికను ఈ సమావేశ కాలంలోనే సభవారు చర్చించవలసివుంటుందని ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. సి. జార్జ్ కాంగ్రెస్ ప్రశ్నకు సమాధానమిచ్చారు. తొలుతగా కొన్ని ప్రధానమైన సిఫారసులను అమలు జరిపిందన్నారు.

ఉప ప్రశ్నలకు సమాధానం ఇస్తూ శ్రీ హెచ్. డి. మాళవ్యా కమిటీలో పూర్తికాలం పనిచేసిన సభ్యుడనీ, ఆయనకు నెలకు రు 500/- గౌరవ వేతనం యాంటిఅద్దె రు 90/- యివ్వబడిందనీ అన్నారు. ఆయనకిచ్చిన మొత్తం వేతనం రు 5,589 అని తెలిపారు.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఉపసంఘ కన్వీనరుగా శ్రీ మాళవ్యా సంచాయితీల గురించి సమగ్ర పరిశోధన జరపారనీ అందువలనే ఆయనను పరిపాలనా సంస్కరణల కమిటీ సభ్యుడుగా నియమించామనీ శ్రీ ఇ. ఎమ్. ఎస్. తెలిపారు.

కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్

తిరువనంతపురం, నవంబరు 24

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సలహాలకు విరుద్ధంగా ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవలసిన అవసరం 1957-58 లో ఒక్కసారికూడా కలుగనందుకు కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తన నివేదికలో హర్షం వెలిబుచ్చింది.

కార్యదక్షతలోను, ప్రభుత్వ శాఖాధిపతులతోను సంభాషణలు చర్చించడంవలన అనేక విషయాల పరిష్కారమవుతూ వచ్చాయని, వీరు చర్చలలో పాల్గొంటూ సంతోషకరభావం చూపుతున్నారనీ నివేదికలో తెలిపారు. కొన్ని ఉద్యోగాలకు ఖాళీఉన్నట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిందని అభ్యర్థులు ఎన్నికలలో కమిషన్ సూచించిన [illegible] ఆ ఉద్యోగులు [illegible] ప్రతిపాదన [illegible] పనీ తెలిపింది.

చందనతోపు కాయ్యల విచారణ నివేదిక

క్విలన్, నవంబరు 24

చందనతోపు కాయ్యలపై జరిపిన విచారణ నివేదికను వచ్చేవెల మొదటి తేదీలోగా సమర్పించగలనని విచారణాధికారి జస్టిస్ కె. శంకరన్ నేడు తెలియజేశారు.

విశంబినామ సంవత్సర
చాంద్రమాన కార్తీకమాసం
పూర్ణిమ మ. 2-18
కృత్తిక మ. 2-18

నీటి పారుదల సౌకర్యాలకు అభివృద్ధి పన్ను

కేరళ ఇరిగేషన్ బిల్లు

తిరువనంతపురం, నవంబరు 23

జనవరి 1947 తరువాత ప్రభుత్వం ప్రారంభించిన నీటిపారుదల సౌకర్యాలలో రు 30 వేలు మించిన వాటికి అభివృద్ధిపన్ను వసూలుచేసే అవకాశం కల్పిస్తూ కేరళ ఇరిగేషన్ బిల్లులో ఒక నిబంధన పొందుపరిచారు. ఈ బిల్లును ఈవేళ అసాధారణ గెజెట్‌లో ప్రకటించారు. తిరువాన్కూర్ కొచ్చిన్, మలబారుప్రాంతాలలో ప్రస్తుతం ఉన్న ఇరిగేషన్ నిబంధనలను ఏకీకరణ చేయడానికి ఈ బిల్లును ప్రధానంగా ప్రవేశపెట్టారు. పంపింగ్ స్కీములు గురించి ఈబిల్లులో అదనంగా ఒక అధ్యాయం చేర్చారు. రేపు ప్రారంభంకానున్న శాసనసభ సమావేశంలో ఈ బిల్లును ప్రవేశపెడతారు.

తోట కార్మిక సమ్మె వాయిదా

తిరువనంతపురం, నవంబరు 24

కేరళ తోటకార్మికుల బిక్ష కార్యాచరణ సంఘంవారు నేడిక్కడ సమావేశమై రేపటినుంచీ సమ్మె చేయాలని లోగడ చేసిన నిర్ణయాన్ని వాయిదావేశారు.

రాజీ సంఘానికి అవకాశం ఇవ్వగలందుకు ఈ నిర్ణయం చేశామని కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ ప్రాక్కులంభాని ఒక ప్రకటనలో తెలిపారు.

రాజీ సంఘంలో కార్మికుల తరఫున ఉండే ఇద్దరు ప్రతినిధులలోనూ ఒకరు శ్రీ బాలచంద్రమీనన్ (ఎ ఐ. టి. యు. సి) అని నేడే సమావేశంలో నిర్ణయించారు.

రెండవ వారిని బి.ఎస్.టి యు.సి వారు నియమిస్తారని శ్రీ ప్రాక్కులంభాని తెలియజేశారు.

కేరళ ఉన్నతాధికారులతో భేటీ వేయడానికి శ్రీధేబర్ యత్నం

రాష్ట్రశాసనసభలో సమాచారమంత్రి వెల్లడి

తిరువనంతపురం, నవంబరు 24

కాంగ్రెసు అధ్యక్షుడు ధేబర్ ఇక్కడ వున్నప్పుడు ఉన్నతప్రభుత్వోద్యోగులను కలుసుకొనడానికి ప్రయత్నించినట్లు తమకు భోగట్టా అందిందని కేరళ శాసనసభ ప్రశ్నా సమయంలో నేడు సమాచారమంత్రి మజీద్ వెల్లడించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ప్రకాశం అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి మజీద్ సమాధానం యిస్తూ యిలా చెప్పారు:

కాంగ్రెసు అధ్యక్షుడు ధేబర్ మిమ్మల్ని కలుసుకొనగోరుతున్నారని ఎర్నాకులం జిల్లా కాంగ్రెసు కమిటీ వారు అడ్వకేటు జనరల్‌కి లేఖ వ్రాశారు.

తిరువనంతపురంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్‌కి చేసిన కార్యక్రమాన్ని చూస్తే పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు శ్రీ ఎస్. పి. తర్దిన్ ఆయనను కలుసుకోవడానికి కూడా ఒక సమయం నిశ్చితమైవున్నట్లు తెల్లమైంది. అయితే వీరుభయులూ కూడా శ్రీ ధేబర్‌ని కలుసుకొనలేదని ప్రభుత్వానికి సమాచారం చేరింది.

కాంగ్రెసు అధ్యక్షుడు ఇక్కడ ఇలా ఉన్నతాధికారులను కలుసుకొనడానికి ప్రయత్నించిన సంగతి ప్రధాని నెహ్రూకు తెలియపరచలేదు.

ప్రతిపక్షనాయకుడు చాళ: భారత పౌరుడైనవాడు ఏ అధికారినైనా కలుసుకొన గోరడం తప్పా? అతీశాక వారికి లేఖలు వ్రాసినప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు కమ్యూనిస్టా వారిని కలుసుకొనడానికి ప్రయత్నించాడనే నిర్ణయానికి ఎలా వచ్చారు?

మంత్రి: ప్రభుత్వోద్యోగులను వేరుగా చూడ్డం కోసం ఇక్కడికి తగు మనుష్యులు రావడం సరుకుసం కాదని ప్రభుత్వ అభిప్రాయం. కాంగ్రెసు అధ్యక్షుడు ఆయధికారులను ప్రభుత్వాధ్యక్షుడుగా కాక వేరుగా కలుసుకొనడానికి ప్రయత్నించారు.

శ్రీమతి లీలా దామోదర మీనన్ (కాం): కేరళ ప్రభుత్వోద్యోగి ఒకరు కమ్యూనిస్టు ప్రభుత్వ కార్యకలాపాలను పొగుడుతూ "న్యూఏజ్" (కమ్యూనిస్టు పార్టీ పత్రిక) పత్రికలో వ్యాసం రాసినట్లు నిజమేనా? పార్టీ పత్రికలకు ప్రభుత్వోద్యోగులు వ్యాసాలు పంపవచ్చునా?

మంత్రి: కేవలం "న్యూఏజ్" పత్రిక కోసం ఏ అధికారీ ప్రత్యేక వ్యాసం వ్రాయలేదు. స్వతంత్ర దినోన్నతులూ పత్రికల్లో ప్రచురించడంలోనూ కేరళ కార్మికశాఖ కార్యకలాపాలను వివరిస్తూ లేబర్ కమిషనర్ శ్రీ ఎ. కృష్ణపిళ్లై ఒక వ్యాసం వ్రాశారు. ఈ వ్యాసం కేరళలోని యితర పత్రికలలో కూడా ప్రచురితమైంది. ఉద్యోగులు ప్రభుత్వానుమతితో వ్యాసాలు రాయవచ్చును.

లోక్ సభలో అర్హతలబిల్లుపై చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 24

ప్రభుత్వ కాంట్రాక్టులతో పార్లమెంటు సభ్యులకు సాన్నిహిత్యం వుండాలని, వాటి నిర్వహణలో సభ్యులు బాధ్యత వహించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వానుబేకర్ నాయర్ నేడు లోక్‌సభలో అర్హతల బిల్లుపై జరిగిన చర్చల్లో పాల్గొంటూ అన్నారు.

ప్రభుత్వంయిలాంటివిధానంఅనుసరించక పోవటంవల్ల ప్రభుత్వరంగం నిర్వహణ బాధ్యతను ఆ రంగాన్ని వ్యతిరేకించే పెద్దమనుషులకు భారాదత్తంచేయటం జరుగుతున్నదనిఆయన విమర్శించారు.

ప్రభుత్వరంగంలో కొన్ని తరహా బాధ్యతలు వహించే వారిని పార్లమెంటు సభ్యత్వానికి అనర్హులుగా నిర్ణయించకూడదని అర్హతల బిల్లు నిర్దేశిస్తోంది.

బిల్లులో అనేక లొసుగులు వున్నందున, దీన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, మెరుగుపరిచిన తరువాత ఈ బిల్లును ప్రభుత్వం సభముందు వుంచాలని నేడు చర్చలో పాల్గొన్న అత్యధిక సభ్యులు కోరారు.

ప్ర. సో. పార్టీ సభ్యుడు శ్రీ బరూవా మాట్లాడుతూ, పార్లమెంటు సభ్యుల నెత్తిమీద ఇతర బాధ్యతలు వేయరాదని, అందులేత పార్లమెంటు సభ్యులు ప్రభుత్వరంగంలో ఎలాంటి బాధ్యతలు వహించరాదనీ వాదించారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ యస్. పి. బరూవా మాట్లాడుతూ, జీవిత భీమా కార్పొరేషన్‌లాంటి ప్రభుత్వ కార్పొరేషన్ వ్యవహారాల్లో పార్లమెంటు సభ్యులు బాధ్యతవహించటం దేశశ్రేయస్సు దృష్ట్యా మంచిదన్నారు.

ప్రభుత్వం ఈ బిల్లుద్వారా ఉద్యోగాలు, ఆదాయాలు పార్లమెంటు సభ్యులకు పంచిపెట్టే ప్రయత్నం లేదా? అని కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి. సి. శర్మ అన్నారు.

శ్రీయోగి రాజ్యంలో ప్రభుత్వ రంగంలో పార్లమెంటు సభ్యులకు సాన్నిహిత్యం తప్పదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అజిత్ సింగ్ అన్నారు.

కేరళ విద్యాబిల్లు

మళ్ళీ సెలక్టు కమిటీకి పంపాలన్న ప్రతిపాదన త్రోసివేత

తిరువనంతపురం, నవంబరు 25

కేరళ విద్యాబిల్లును తిరిగి సెలక్టు కమిటీకి పంపించాలని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ ఎస్. నారాయణ పిళ్లై చేసిన ప్రతిపాదనను స్పీకర్ శ్రీ ఆర్. శంకర నారాయణ తంబి నేడు త్రోసిపుచ్చారు.

విద్యాబిల్లును సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా సవరించి మరల శాసనసభలో ప్రవేశపెట్టినవిషయం పాఠకులకు విదితమే.

ఇలాంటిబిల్లుల విషయంలో ఏమి చేయాలో స్పష్టంగా నిబంధనలలో ఏమీ తెలుపలేదనీ, అందువలన తన అభిప్రాయాన్ని రూలింగ్‌ద్వారా అమలు జరుపుతున్నానని స్పీకర్ తంబి తెలియజేశారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. టి. చాకోమాట్లాడుతూ ఇది స్పీకర్ అభిప్రాయంమాత్రమే గనుక బిల్లును సెలెక్టుకమిటీకి పంపాలా లేదా అన్న విషయం సభవారి నిర్ణయానికి వదలిపెట్టాలని కోరారు.

ప్రతిపాదనను తాను త్రోసిపుచ్చానని, అందువలన సభవారు బిల్లును సరాసరి చర్చకు తీసుకోవాలని చెప్పాను.

కేరళ సాహిత్య పరిషత్ సభలు సమాప్తి

మద్రాసు, నవంబరు 24

ఇక్కడ నాలుగు రోజులుగా జరుగుతున్న కేరళ సాహిత్య పరిషత్ సభలు నేడు జయప్రదంగా ముగిశాయి.

సామాజిక సమస్యలకు సాహిత్యం ప్రతిబింబమని, మహాకవి శంకర పరమాత్ ముగింపు ఉపన్యాసంలో అన్నారు. భాషాభివృద్ధికి ఇతోధిక కృషి జేయవలసిందిగా మళయాళీ రచయితలను ఆయన కోరారు. వల్లత్తోల్, కృష్ణవారియర్‌ల మృతికి సమావేశం సంతాపం వెల్లడించింది.

సంపదపై పన్ను

న్యూఢిల్లీ, నవంబరు 24

1958 - 59 సంవత్సరంలో, సెప్టెంబరు మాసాంతానికి వసూలు చేసిన సంపదమీద పన్ను మొత్తం 1 కోటి 80 లక్షల 93 వేల రూపాయలని ఆర్థికశాఖామంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల కాలంలో వెల్లడి చేశారు.

1957 డిసెంబరు నుండి 1958 సెప్టెంబరు వరకు కేంద్ర ప్రభుత్వం విధించిన సంపద పన్ను మొత్తం 7 కోట్ల 65 లక్షల 69 వేలని ఆయన అన్నారు.

సంపదపై పన్నుద్వారా యితర పన్నుల ఎగవేతను ఎంతవరకు పనికట్టుతున్నామనే విషయంయిప్పటికీ చెప్పలేమని, అయితే ఇంతవరకూ 144 ఇతర పన్నుల ఎగవేత వ్యవహారాలను అధికారులు పట్టుకున్నారని శ్రీ మొరార్జీ వివరించారు.

లోక్ సభా కార్యక్రమంలో మార్పు

న్యూఢిల్లీ, నవంబరు 24

జీవిత భీమా కార్పొరేషన్ పెట్టుబడి విధానంపై లోక్‌సభలో నవంబరు 28, 29 తేదీల్లో చర్చ జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల కార్యదర్శి ప్రకటించారు. ఇంతకు ముందు నవంబరు 27 వ తేదీన ఈ చర్చ జరుగుతుందని ప్రకటించారు.

శాసనసభ అధ్యక్షవర్గం

హైద్రాబాదు, నవంబరు 24

ఆంధ్రశాసనసభ అష్టమ సమావేశానికి అధ్యక్షవర్గంగా శ్రీయుతులు పి. వి. నరసింహారావు, సి. ఎస్. రంగనాథ మొదలియార్, టి. లక్ష్మీకాంతమ్మ, పుత్సల సత్యనారాయణ గార్లను స్పీకరు నియమించారు.

శ్రీమతి మృదులా సారాభాయ్

న్యూఢిల్లీ, నవంబరు 24

శ్రీమతి మృదులా సారాభాయ్ హెబియస్ కార్పస్ పిటీషన్‌ను నేడు సుప్రీంకోర్టు రెండవసారి త్రోసివేసింది.

కేంద్రప్రభుత్వం శ్రీమతి మృదులాను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద అరెస్టు చేసింది.

రష్యానుంచి ఉక్కు

వచ్చే ఏడాది 2 లక్షల 16 వేల టన్నులు కొనడానికి నిర్ణయించినట్లు మంత్రి వెల్లడి

("విశాలాంధ్ర" విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 24

వచ్చే ఏడాది రష్యానుంచి రెండులక్షల 16 వేల టన్నుల ఉక్కును కొనడానికి నిశ్చయించామనీ, ఈ విషయంలో చర్చలు సాగుతున్నాయనీ ఉక్కుశాఖామంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఈ ఉక్కు ఖరీదును భారత ప్రభుత్వం రూపాయల్లో చెల్లిస్తుంది. ఈ రూపాయలతో సోవియట్ యూనియన్ మన దేశంనుంచి సరుకులు కొనుక్కుంటుంది.

రష్యానుంచి దిగుమతి చేసుకొనే ఉక్కు ఖరీదెలాఉంటుందో శ్రీ స్వర్ణసింగ్ చెప్పలేదు. కాగా ఉక్కు మంత్రిత్వ శాఖవారు ఈ యేడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దిగుమతి చేసుకొన్న ఉక్కు ఖరీదులను వివరిస్తూ సభవారి కోరికప్రకారాన్ని సమర్పించారు. దీన్ని చూస్తే రష్యానుంచి దిగుమతి అయిన ఉక్కు పశ్చిమ దేశాల ఉక్కుకన్న తక్కువఖరీదులోవున్నట్లు తేలుతుంది.

బ్రిటన్ నుంచి రు 3 వేల టన్నుల ఉక్కు దిగుమతి అయింది. దానివిలువ అయిదుకోట్లు. అమెరికానుంచి 42 వేల టన్నుల ఉక్కు దిగుమతి అయింది. దాని ఖరీదు 2 కోట్ల 71 లక్షలు. పశ్చిమ జర్మనీ నుంచి 87 వేల టన్నుల ఉక్కువచ్చింది. దాని ఖరీదు 2 కోట్ల 90 లక్షలు. జపాన్ నుంచి లక్షా 13 వేలటన్నుల ఉక్కు దిగుమతిఅయింది. దీనిమొత్తం ఖరీదు పదికోట్ల 25 లక్షల రూపాయలు. ఇది కాక పశ్చిమ దేశాలనుంచి కోటీ 24 లక్షల రూపాయలు పెట్టి 18 వేల టన్నుల ఉక్కును దిగుమతి చేసుకొన్నారు.

రష్యా నుంచి లక్షా పదహారువేల టన్నుల ఉక్కును ఆరుకోట్ల 90 లక్షల రూపాయలకు దిగుమతిచేశారు.

దుర్గాపూర్ పవర్ హౌస్‌కు అవుకు పునాదులు

న్యూఢిల్లీ, నవంబరు 24

రాజ్య సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రాజబహదూర్ గౌడ్ నేడడిగిన ఒక ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్తూ దుర్గాపూర్ పవర్ హౌస్‌లో రెండు టర్బోజనరేటర్లకు వేసిన కాంక్రీటు పునాది అవుకుగా పడిందని అంగీకరించారు.

డామోదర్ లోయ కార్పొరేషన్ సలహాదార్లయిన అమెరికా కంపెనీవారే ఈ అవుకు పునాదుల్ని వేశారని ఆయన చెప్పారు. ఈ అవుకు పునాదులకుగాను కంపెనీనుంచి నష్టపరిహారం రాబట్టడంకోసం ఏ చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు.

ఈ కంపెనీ అవకతవకలను గురించి చాలా ఫిర్యాదులు వచ్చాయనీ, అన్నింటినీ దర్యాప్తు జరిపిస్తున్నామనీ ఆయన అన్నారు. (వి.వి)

ఐరాస పరిశీలక బృందం

లెబనాన్ నుండి ఉపసంహరణ

న్యూయార్క్, నవంబరు 24

లెబనాన్ నుండి ఐరాస పరిశీలక బృందం ఉపసంహరణ కార్యక్రమం వచ్చే శుక్రవారం ఆరంభం కాగలదని ఐరాస కార్యదర్శి హామర్‌షోల్డ్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ కార్యక్రమం డిసెంబరు 18 వ తేదీనాటికి పూర్తికాగలదని ఆయన అన్నారు.

కేరళ శాసన సభ్యులకు సౌకర్యం

త్రిచూరు, నవంబరు 24

కేరళ శాసనసభ్యులకు ప్రభుత్వ రవాణా బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కలిగిస్తున్నామని నేడు శాసనసభలో రవాణా శాఖ మంత్రి శ్రీ టి. వి. థామస్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

సూడాన్ అమెరికా ఒడంబడికపై పునరాలోచన

కైరో, నవంబరు 24

వెనుకటి సూడాన్ ప్రభుత్వం అమెరికాతో ఒక ఆర్థిక సహాయ ఒడంబడికను కుదుర్చుకుంది. ఈ ఒడంబడిక మంచిచెడ్డలను గురించి ప్రస్తుత విదేశాంగమంత్రి అహ్మద్ ఖీర్ ఒకనివేదిక తయారుచేస్తున్నారనీ, ఆనివేదికను ఆధారం చేసుకొని ప్రస్తుత ప్రభుత్వం ఈ ఒడంబడికను గురించి పునరాలోచిస్తుందనీ, సూడాన్ జేశీయ వ్యవహారాలశాఖమంత్రి మేజర్ జనరల్ అహ్మద్ అబ్దుల్ వాహాబ్ భూట్టామేళా ప్రకటించారు. ఈ విషయాన్ని పశ్చిమాసియా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

అమెరికా ఆర్థికసహాయ ఒడంబడిక సూడాన్ స్వాతంత్ర్యానికీ, ఆత్మగౌరవానికీ భంగకరంగా ఉన్నట్లు స్పష్టమయితే, సూడాన్ ప్రభుత్వం ఈ విషయమై అమెరికాప్రభుత్వంతో తిరిగి చర్చలు జరుపుతుంది.

విశ్వాంతరాళ సమస్య

ఐరాస రాజకీయకమిటీలో పశ్చిమ దేశాల తీర్మానానికి గెలుపు

ఐరాస, నవంబరు 24

విశ్వాంతరాళం విషయమై అంతర్జాతీయ సహకారం సమస్యను పరిశీలించేందుకు 18 దేశాల ప్రతినిధులతో ఒక సన్నాహకసంఘాన్ని ఏర్పరచాలని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, తదితర పశ్చిమ రాజ్యభూమి దేశాలు కలిసిచేసిన ప్రతిపాదన నేడు ఐరాస రాజకీయ ఉపసంఘ సమావేశంలో నెగ్గింది.

విశ్వాంతరాళ సమస్యలను గురించి చర్చించేందుకు అమెరికా, సోవియట్ దేశాల ప్రతినిధులతో మాత్రమే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని భారత, అరబ్బు రిపబ్లిక్, బర్మా దేశాల ప్రతినిధులు కలిసిచేసిన ప్రతిపాదన వీగిపోయింది. అదే విధంగా కాలుష్యపు దేశాలూ, కాలుషితకార్పు దేశాలూ, మధ్యదుతటస్థ దేశాల ప్రతినిధులతో ఒక సన్నాహక కమిటీని ఏర్పాటు చేయాలని సోవియట్ చేసిన ప్రతిపాదన కూడా ఓడిపోయింది.

ఆకస్మికదాడుల నివారణ

జెనీవాసభలో పశ్చిమ దేశాల ప్రతిపాదన

జెనీవా, నవంబరు 24

ఆకస్మిక దండయాత్రల నివారణోపాయాలను గురించి తూర్పు, పశ్చిమ దేశాల ప్రతినిధుల మధ్య జెనీవాలో జరుగుతున్న సమావేశంలో ఎజెండాను గురించి ఇంకా అంగీకారం కుదరలేదు.

అయితే ఉభయ పక్షాలవారూ ముసాయిదా ప్రతిపాదనలను సమావేశం యెదుట పెడుతూనేవున్నారు. సుదూరప్రాంతాలకు పోగల విమానాలపై నిఘా ఉంచడం గురించి పశ్చిమ రాజ్యాలవారు ఈవేళ ఒక ముసాయిదా ప్రతిపాదనను సమర్పించారు.

అణ్వాయుధాలున్న విమానాలు ఇతరదేశాలపైనా, మహాసముద్రాలపైనా ఎగరడాన్ని నిషేధించాలని సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి వాసిలుకుస్నెట్సోవ్ నేటి సమావేశంలో పునరుద్ఘాటించారు.

సమావేశం తిరిగి రేపటికి వాయిదా పడింది.

బందిపోటు దొంగలపైకాల్పులు

షోలాపూర్ రైల్వేయార్డులో

షోలాపూర్, నవంబరు 24

షోలాపూర్ రైల్వే యార్డుదగ్గర ఒక వాగన్‌ను లూటీచేస్తున్న వారిపై రైల్వేపోలీసులు తుపాకులు కాల్చగా ఫలితంగా ఒకరు చనిపోయారు.

కొంతమంది బందిపోటు దొంగలు వాగన్‌ను బద్దలుకొట్టి అందులోని ఉప్పు బస్తాలను తీసుకొని పోతున్నారనీ, ఇదేమని వారిని ప్రశ్నించగా పోలీసులపై వారు జవాబుకానికి దిగారనీ, అందువలన తుపాకులు కాల్చవలసి వచ్చిందనీ పోలీసు అధికారులు తెలుపుతున్నారు. కాల్పులలో మరణించినవాడు చేతపట్టిన బందిపోటు దొంగని చెపుతున్నారు.

గడియారాల చేతలో తర్ఫీదు

స్విట్జర్లండ్‌లో ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 22

గడియారాలు తయారుచేయడంలో భారతీయులకు తమదేశంలో శిక్షణ యిస్తామనీ, యిందుకు భారతదేశంలో ఒక శిక్షణసంస్థ నెలకొల్పడానికి కూడా సాయం చేస్తామనీ స్విట్జర్లండ్ గడియారాల పరిశ్రమ ప్రతినిధిబృందాయకుడు కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయి షాకు తెలియజేశారు. స్విట్జర్లండ్‌లో శిక్షణకయ్యే ఖర్చులను అక్కడి గడియారాల పరిశ్రమవారు భరిస్తారు. ప్రపంచ ప్రసిద్ధి పొందిన స్విస్ గడియారాల పరిశ్రమవారు ఈ శిక్షణను యివ్వనలవడం చాలా ప్రముఖవిషయమని శ్రీ మనూభాయిషా అన్నారు.

పాక్ ఘటనలు
పార్లమెంటు అఖిలపక్ష కమిటీ చర్చలు
న్యూఢిల్లీ, నవంబరు 24
పార్లమెంటు విదేశాంగ వ్యవహారాల సలహాసమితి నేడు సమావేశమై ప్రధానంగా పాకిస్తాన్‌లోని పరిస్థితులను గురించీ, సరిహద్దు సంఘటనలను గురించీ చర్చించింది.
ఈ సమస్యలపై సభ్యులు అడిగిన అనేక ప్రశ్నలకు ప్రధాని నెహ్రూ సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది.
పార్లమెంటు విదేశాంగ వ్యవహారాల సలహా సమితిలో అన్నిపార్టీల ప్రతినిధులు సభ్యులుగా వున్న విషయం పాఠకులకు విదితమే.







సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి; విశాలాంధ్ర విశ్వాస సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రింటర్సు, విజయవాడ - 3.